

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి

భువనగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త : జనవరి 18 నుండి రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుతున్న దృష్ట్యా ప్రణాళికబద్ధంగా

2లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 07, డిసెంబర్ 2022 16 పేజీలు



ఆందోళనలో మామిడి రైతులు

ఫలసాగర్ పథకాన్ని పునరుద్ధరించాలంటున్న రైతులు



# పూతకు నోచని.. మామిడి

నడిగూడెం,ప్రభాతవార్త : ప్రతి ఏటా ఏదో ఒక ప్రతిబంధకంతో మామిడి తోటల రైతులు నష్టపోతున్నారు. ఆరుగాలం కష్టించి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పండ్ల తోటలు సాగు చేయగా పలు రకాల కారణాలతో దిగుబడి తగ్గి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. నిరంతరం శ్రమించి మామిడి తోటలు సాగు చేస్తే తీరా కోసే సమయానికి ఈదురు గాలులు రావడం, మామిడి కాయలు నేలరాలడంతో రైతులకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. ఈ క్రమంలో రైతులు మామిడి తోటల సాగుకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు. పండ్ల తోటల సాగు లాభసాటిగా లేకపోవడంతో లబోదిబోమంటున్నారు.

నవంబర్, డిసెంబర్ మాసాల్లో మామిడి చెట్లకు పూత రావాల్సి ఉండగా ఇంత వరకు పూత రాలేదు. అదునులో పూత వస్తే మామిడి దిగుబడి ఆశాజనకంగా ఉండి ఆశించిన ధర పలుకుతుంది. లేని పక్షంలో ధర తగ్గి నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది. నవంబర్, డిసెంబర్ మాసాల్లో మామిడి చెట్లకు పూత పూస్తే సకాలంలో మామిడి దిగుబడి వస్తుంది. టన్ను మామిడి ధర రూ. 70 వేల వరకు పలుకుతుంది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో మామిడి చెట్లకు పూత పూస్తే టన్ను మామిడి కాయల ధర రూ. 20 వేల నుండి 30 వేల వరకు పడిపోతుందని దీంతో అప్పులపాలు కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు. పరిస్థితులన్నీ అనుకూలిస్తే మామిడి పంట చేతికొచ్చే సమయానికి ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడి రైతులు నష్టాల ఊబిలోకి నెట్టివేయబడుతున్నారు. తిరిగి కోలుకోలేని పరిస్థితి నెలకొంటుంది. ఎకరానికి రూ. 30 వేల వరకు పెట్టుబడి పెట్టి మామిడి తోటలు సాగు చేస్తే పలు సందర్భాల్లో పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోతుంది. జిల్లా కేంద్రంలో మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో మామాడి తోటల రైతులు మధ్య దళారులను ఆశ్రయించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో తక్కువ ధరలకు మామిడి కాయలను అమ్మి దళారుల చేతుల్లో రైతులు

2లో..



# అంబేద్కర్ అందరి వాడు

## రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరి వాడని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మర్రిగూడ బైపాస్ వద్ద ఏర్పాటు బుద్ధ వనం వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితమైన వ్యక్తి కాదన్నారు. గాంధీ, నెహ్రూలాలకు ఏ మాత్రం తీసిపోని దార్శనికుడని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందన్నారు. తెలంగాణ సాధనలో అంబేద్కర్ విధానాలతోనే కెసిఆర్ వెళ్లారని తెలిపారు. శాసనసభ అనుమతి,శాసనసభ అప్రూవల్ అవసరం లేకుండానే భారత ప్రభుత్వం పార్లమెంట్‌లో నేరుగా బిల్లు పెట్టి కొత్త రాష్ట్రం ఏర్పాటు

# రాజ్యాంగాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలి

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి - కోమటిరెడ్డి



# నాలెడ్జ్‌తో పాటు కమ్యూనికేషన్ స్కిల్ పెంపొందించుకోవాలి

వివరాలు 2లో..

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



# రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

సూర్యాపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త: మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు వైద్యాధికారులు మున్సిపల్ కమిషనర్లతో జరిగిన ప్రత్యేక సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2023 జనవరి 18 నుంచి ప్రారంభమయ్యే రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని అందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. 10 సంవత్సరాల వయసు నిండిన వారి నుండి అందరికీ కంటి



2లో...

# పూతకు నోచని మామిడి

(మొదటి పేజీ తరువాయి..)

మోసపోతున్నారు. మార్కెట్ సౌకర్యం కల్పించాలని పండ్ల తోటల రైతులు చేస్తున్న విన్నపాలు ఆందోళనలకు ఎవరూ స్పందించని పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో వాతావరణాన్ని, ఉష్ణోగ్రతలను కొలిచేందుకు మీటర్లను ఏర్పాటు చేశారు. నిర్వహణ లోపం కారణంగా సదరు మీటర్లు సక్రమంగా పనిచేయకపోవడంతో నష్టం వాటిల్లుతుందని, మామిడి తోటల రైతులు అంటున్నారు. ఈ మీటర్లు పనిచేస్తే ఉష్ణోగ్రతలు, తేమ శాతం, వాతావరణాన్ని కొలిచే అవకాశం ఉంటుంది. ఫలితంగా రైతులకు పరిహారం అందుతుంది. మీటర్లు పనిచేయకపోవడంతో పరిహారం కూడా అందని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఫలసాగర్ పథకాన్ని కూడా రద్దు చేయడం పండ్ల తోటల రైతులకు తీరని శాపంగా పరిణమించింది. ఈ పథకాన్ని కొనసాగిస్తే సబ్సిడీపై రైతులకు మొక్కలు, ఎరువులు పొందే అవకాశం ఉంటుంది. పథకాన్ని రద్దు చేయడంతో రైతులు పండ్ల తోటల సాగుకు ఆసక్తి చూపడం లేదు. పథకాన్ని పునరుద్ధరించాలని ఆందోళనలు చేపట్టినప్పటికీ స్పందన కొరవడింది. ఈ క్రమంలో మామిడి తోటలను నరికివేసి ప్రత్యామ్నాయ మార్గాలపై రైతులు దృష్టిసారించారు. ఒక్కొక్క మామిడి చెట్టుకు రూ. 40 చొప్పున భీమా కింద చెల్లించారు. సదరు భీమా కింద రావాల్సిన పైకం కూడా అందని పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో ఏర్పాటు చేసిన మీటర్లు సరిగా పనిచేస్తే జరిగిన నష్టాన్ని అంచనా వేసే అవకాశం ఉంటుందని తద్వారా భీమా సౌకర్యం కింద పరిహారం పొందవచ్చని



రైతులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇంత వరకు మామిడి చెట్లకు పూత పూయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

**పండ్ల తోటల రైతులను ఆదుకోవాలి**

గత దశాబ్ద కాలంగా ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రంగా నష్టపోయిన పండ్ల తోటల రైతులను ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రామాపురంలో మామిడి తోటలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి ఏటా పండ్ల తోటల రైతులు ఏదో ఒక ఇబ్బందితో నష్టపోతున్నారన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మామిడి మార్కెట్ ఏర్పాటు చేయాలని, దళారుల నుండి రైతులను కాపాడాలన్నారు. ఫలసాగర్ పథకాన్ని పునరుద్ధరించాలన్నారు. సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, మొక్కలు సరఫరా చేయాలన్నారు. వాతావరణ ఆధారిత భీమా ద్వారా రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకటరెడ్డి, చినకోటిరెడ్డి, గోవింద్, మధు, చారి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరి వాడు

(మొదటి పేజీ తరువాయి..)

చేయవచ్చని అనే అంశాన్ని పొందుపర్చడం ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీరామరక్ష అయిందన్నారు. అంబేద్కర్‌తత్వం భారతదేశానికి అవసరం ఉందన్నారు. ఆయన రచించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ అల్ప సంఖ్యాకులకు ప్రభుత్వాలు అండగా రక్షణగా నిలిచి వారి హక్కులను నిలబెట్టిన నాడు అంబేద్కర్‌కు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, వార్డు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలి

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి – కోమటిరెడ్డి

కొందరు నాయకులు రాజ్యాంగాన్ని మార్చాలని డిమాండ్ చేస్తున్నారు కానీ రాజ్యాంగాన్ని ఇంకా పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని షాపల్లి, పోతినేనిపల్లి, యల్లారెడ్డిగూడెం గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. న్యాయశాఖ మంత్రి కాకముందే భారతరాజ్యాంగాన్ని రచించి దళితులు మరియు పేదలకు రిజర్వేషన్ కల్పించి పెత్తందారి వ్యవస్థను రూపుమాపారని ఆయన గుర్తుచేశారు. దళితులకు పేదవాళ్ళకు న్యాయం జరిగినప్పుడే రాజ్యాంగాన్ని మార్చాలి, ప్రతి దళితుడు సొంత ఇంట్లో ఉండి చదువుకున్న వారికి ఉద్యోగం లభించినప్పుడే అంబేద్కర్‌కు నిజమైన నివాళులు అర్పించనట్లను ఆయన అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వద్దే భూపాల్ రెడ్డి, శిలిగిరెడ్డి వెంకట్ రెడ్డి, రవీందర్, జెరిపోతుల భరత్, జాని, కొంపెల్లి సైదులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. మంగళవారం జగిత్యాల కలెక్టర్ నుండి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ శ్వేత, హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్, రాష్ట్ర వైద్యశాఖ కార్యదర్శి సయ్యద్ అలీ, ముర్తుజా రిజ్వీతో కలిసి వీడియో సమావేశంలో రెండవ విడత కంటివెలుగు కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ప్రజల కంటి సమస్యలు తొలగించుటకు ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని, రెండవ విడత కార్యక్రమం జనవరి 18 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమర్ధవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాల్లో, గ్రామాల్లో వార్డుల వారిగా కంటివెలుగు శిబిరాల షెడ్యూల్స్‌ను పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, వైద్యశాఖ అధికారుల సమన్వయంతో తయారుచేయాలని ఆదేశించారు. అవసరమైన మేర జనాభాకు అనుకూలంగా బృందాలను తయారుచేసుకోవాలని గతంలో 827 బృందాలు పనిచేయగా ఇప్పుడు 1500లకు పెంచినట్లు తెలిపారు. ప్రతీ టీమ్‌లో ఒక డాక్టర్, ఆప్తొమెట్రిక్, ఆశాలు, ఏఎన్ఎంలు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సిహెచ్ఓలు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. జిల్లాలోని బృందాలకు వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ప్రతీరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వార్డుల్లో శిబిరాలు సేవలు అందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా కంటివెలుగు శిబిరాల నిర్వహణకు అవసరమైన సామాగ్రిని రీడింగ్ కల్లద్దాలను జిల్లాలకు పంపుతామని వాటిని పిహెచ్‌సి ద్వారా పంపిణీ చేయాలన్నారు. పరీక్షల అనంతరం రీడింగ్ కల్లద్దాలు అదేరోజు డిస్టెన్స్ స్పెసిఫిక్ కల్లద్దాలు నెలరోజుల్లో ప్రజలకు అందజేస్తామన్నారు. డిస్టెన్స్ స్పెసిఫిక్ కల్లద్దాలపై బార్‌కోడ్ ఏర్పాటు చేసి సదరు వ్యక్తులకు ఆశ సిబ్బంది ద్వారా అందజేయా లన్నారు. రా ష్ట్రంలో నూతనంగా 959 డాక్టర్ల నియామకం వారంలో పూర్తవుతుందని, వీరికి అదనంగా ఆర్‌బిఎస్‌కె ఆయుష్ వైద్యులను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో ఐదు శాతం అదనంగా కంటివెలుగు బృందాలు ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైన సమయంలో ప్రత్యామ్నాయ బృందాలు సిద్ధం కావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల మందికి స్క్రీన్ చేయాలని లక్ష్యం ఏర్పర్చుకున్నామన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లాలో కంటివెలుగు కార్యక్రమం నిర్వహణను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు 300 మంది, అర్బన్ ప్రాంతాల్లో రోజుకు 400 మందిని పరీక్షించేలా జిల్లాలోని 34 టీములు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలోని 421 గ్రామ పంచాయతీల్లో ఆరు మున్సిపాలిటీలకు అన్ని వార్డుల్లో నిర్వహించే దుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియా కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లికార్జున్‌రావు, జిల్లా ఏరియా ఆస్పత్రి సూపరిండెంట్ చిన్ను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నాలెడ్జ్‌తో పాటు కమ్యూనికేషన్ స్కిల్ పెంపొందించుకోవాలి

**వలిగొండ, డిసెంబర్ 06 ప్రభాతవార్త :**

నాలెడ్జ్‌తో పాటు కమ్యూనికేషన్ స్కిల్ పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. మంగళవారం వలిగొండ మండలకేంద్రంలో శ్రీవెంకటేశ్వరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాతలు, కాలేజీ అధ్యాపక బృందం ఏర్పాటు చేసిన పోటీ పరీక్షలకు కేరీర్ గైడెన్స్‌కు సంబంధించిన పుస్తక లైబ్రరీని ప్రారంభించారు. తొలుత కాలేజీ విద్యార్థులు ఎన్‌సిసి క్యాడెట్ బృందాలు సమర్పించిన వందన స్వీకారాన్ని ఆమె స్వీకరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ నాలెడ్జ్‌తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని, డిగ్రీతో పాటుగా ఏ విధంగా నడవాలి, ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అవగాహన కలిగి ఉండాలని, ఇంగ్లీష్ భాషపై పట్టు పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్‌మీడియట్ అధికారి రమణి, కాలేజ్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్, ఎన్‌సిసి ఆఫీసర్ విక్రం కుమార్, అధ్యాపకులు సోమశేఖర్, క్రాంతికుమార్, సుందర్, మురళి, విజయ్‌కుమార్, భిక్షం, సైదా, ఫయీం, స్వప్న, మృదుల, ఇంటర్ నోడల్ అధికారి రమణి తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో సుమారుగా 13 లక్షల 50 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించాల్సి వస్తుందని రూరల్ ప్రాంతంలో 9 లక్షల మంది ప్రజల కు కంటి పరీక్షలు నిర్వహించడానికి వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 50 టీములను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆ రూరల్ ప్రాంతంలో 35 టీములు అర్బన్ మున్సిపాలిటీలలో 10 టీములను ఐదు టీములను స్టాండ్ బైగా ఉంచుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్లు50 మంది, ఏ ఆర్ మిషనరీలు 50 ,లెన్స్ బాక్సులు 50, స్నెలన్ చార్ట్స్ 50, టార్చ్ లైట్స్ 50 ,ఆప్తాల్మాలజిస్టు అసిస్టెంట్స్ 50 మంది, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ 50 మంది, వాహనాలు 50, ఒక ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీలలో వార్డుల వారీగా కంటి వెలుగు శిబిరాలను నిర్వహించాలన్నారు. వైద్యశాఖ అధికారులు మున్సిపల్ కమిషనర్లు పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమానికి హాజరవుతున్న వైద్య సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణాచలం మున్సిపల్ కమిషనర్లు సత్యనారాయణ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి అశోక్ రెడ్డి శ్రీనివాస్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ రసాబస

## క్రషర్‌ను తీవ్రంగా వ్యతిరేకించిన గ్రామస్తులు

**బొమ్మలరామారం, డిసెంబర్ 06 ప్రభాతవార్త :**

మండలంలోని ప్యారారం గ్రామంలో బ్లూమౌంట్ స్టోన్స్ వారు కొత్త క్రషర్ ఏర్పాటు పై యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా సోమవారం సభ నిర్వహించగా గ్రామస్తులు దానిని పూర్తిగా వ్యతిరేకించారు. అనంతరం సభలో గ్రామస్తులు మాట్లాడుతూ స్టోన్ క్రషర్ పడటం వల్ల నిత్యం బాంబుల మోతతో తమ గ్రామం దద్దరిల్లుతుందని, కాలుష్యం ఏర్పడి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి కెసిఆర్ దయ వల్ల ఎన్నో కొట్లాటలు చేసి కష్టపడి రోడ్డు వేసుకున్నామని క్రషర్ పెట్టి ఆ రోడ్డును నాశనం చేయొద్దన్నారు. ఎన్ని డిపార్ట్‌మెంట్‌లు అనుమతులు ఇచ్చినా తీవ్ర పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎన్‌జిఓలు మాట్లాడుతూ క్రషర్ వల్ల ఉపయోగాలు ఉన్నాయని, పక్కనే కొత్తగా నిర్మిస్తున్న కెమికల్ కంపెనీల వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారనగా గ్రామస్తులు మాకుమ్మడిగా లేచి ఎన్‌జిఓలతో వాదన చేశారు. అనంతరం ఎంపిపి చిమ్ముల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తమ గ్రామం ఇప్పుడిప్పుడు అభివృద్ధి చెందుతుందని, పరిశ్రమలు రావడం వల్ల గ్రామాలు అభివృద్ధిచెందుతాయి కానీ గ్రామాన్ని నష్టం చేసే పరిశ్రమలు మాకొద్దన్నారు. ప్రభుత్వ భూమిలో కొండపోచమ్మ, కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల ద్వారా నష్టపోయిన రైతులకు గ్రామాలు వారి ఇండ్ల నిర్మాణానికి ఒక గ్రామం ఏర్పాటు చేసే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా 42 అభిప్రాయాలు వచ్చాయని, మెయిల్ ద్వారా ఒక అభిప్రాయం వచ్చిందని ప్రత్యక్షంగా 27 మంది తమ అభిప్రాయాలు తెలిపారని ఆయన అన్నారు. ఈ నివేదిక ఆధారంగా పైవారికి తమ రిపోర్టు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ పద్మసుందరి, గ్రామ సర పంచ్ ఏనుగు రవీందర్‌రెడ్డి, జెఏసి చైర్మన్ సిహెచ్ రాజమల్లారెడ్డి, గ్రామ యువకులు, అధికారులు పాల్గొన్నారు.



## అంటరానితనం నిర్మూలల కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్

తుంగతుర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:



అంటరానితనం నిర్మూలన కోసం, బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం,కృషి చేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మండల పరిధిలోని సంగెం గ్రామ సర్పంచ్ ఏశమల్ల సుశీల సామేల్ అన్నారు. మంగళవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు.ఈ మేరకు ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించి సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి కృషి చేసిన మహనీయులు అని కొనియాడారు.భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా బలహీన వర్గాల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు.యువత ప్రతి ఒక్కరు వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ వెంకటమ్మ, ఎంపీటీసీ కలకోట్ల ఎలేజర్,బొడ్డు శ్రీను,కాకులారపు మధుసూదన్ రెడ్డి,జటంగి రవి,లింగయ్య,మహేష్, మహేందర్,వెంకటరత్నం,జీవయ్య ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కు అందజేత

ఆలేరు టౌన్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:



ఆలేరు నగరపుర పాలక సంఘం 6వ వార్డు బహదూర్ పేట లో ఊత భవాని భాస్కర్‌కు ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అధ్యర్యంలో లబ్ధిదారునికి కళ్యాణి లక్ష్మి చెక్కును మంగళవారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, పట్టణ సెక్రటరీ జెనరల్ కుండే సంపత్, వార్డు అధ్యక్షులు వస్పరి బాలయ్య,సింగల్ విండో డైరెక్టర్ కుళ్ళ సిద్దులు, కుళ్ళ వెంకటేష్, యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, సంగి నాగరాజు,వస్పరి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి

ఆత్మకూరు ఎస్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి వేడుకలు మండల పరిధిలోని నశింపేట లోని గ్రామ పంచాయతీ లో నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి కిపూలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ములకల పల్లి రవి ,వార్డు మెంబర్ మూల వేంకటగిరి ,తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు గుండాల మహేష్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మూల యల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బొడ్డు లింగయ్య, తెరాస నాయకులు దాసరి మాల్సుర్ కర్ణాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. పుస్తకాల పంపిణి ఆత్మకూరు ఎస్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మేడి కృష్ణ ఆధ్వ ర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు అంబేద్కర్ చరిత్ర పుస్తకాలను పంపిణి చేశారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఏసీబీ అధికారి

యాదగిరిగుట్ట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవారం విజిలెన్స్ శాఖ స్పెషల్ సెక్రటరీ ఏసీబీ అధికారి వైవి విజె రాజశేఖర్ కుటుంబ సభ్యులతో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయంలో అష్టోత్తర పూజల అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారి రామ్మోహన్ శ్రీ స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందించారు.

## పేదలకు సేవ చేయడమే ఆరోగ్య ఫౌండేషన్ లక్ష్యం

తుంగతుర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:



ఆరాధ్య ఫౌండేషన్ ఎల్లప్పుడు పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర సభ్యులు పత్తేపురం విజయ్ అన్నారు.మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా గత ఆరు సంవత్సరాలుగా పక్ష వాతంతో బాధపడుతున్న నల్లనాగుల దేవేంద్రా చారి కుటుంబానికి 50 కేజీల బియ్యం, కుటుంబ సభ్యులందరికీ పోస్టల్ ప్రమాద భీమా అందజేసి మాట్లాడారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ పార్టీలకు అతీతంగా నియోజక వర్గంలోని పేద ప్రజలకు నిరంతరం సేవ చేస్తున్నారని అన్నారు.నేటి సమాజంలో అంబేద్కర్ లాంటి మహనీయుల పేరు చెప్పుకొని రాజకీయాల్లో లబ్ధి పొందుతున్నారేతప్ప,వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేసే నాయకులే కరువయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల సభ్యులు పోతరాజు సురేష్, కొండా వెంకన్న, వీరబోయిన శ్రీను, అంబటి రాములు, ఉల్లెందుల వెంకన్న, కటకం సతీష్ ,గోపగాని సతీష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి కడియం రామచంద్రయ్య

నూతనకల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:



అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామ చంద్రయ్య అన్నారు. మంగళవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, సమసమాజ స్థాపకుడు అంబేద్కర్ ఆశయాలను ప్రతి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని పేర్కొన్నారు. అనంతరం ఎడవెల్లి గ్రామానికి చెందిన కారింగుల రాజు కుమారుడు ఇటీవల టీకా వికసించి మృతి చెందగా బాలుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాపా రవికుమార్ మద్ది సంజీవరెడ్డి స్వామి మారగాని ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన పూల శ్రవణ్

ఆలేరు టౌన్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:




భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న,డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని ఆలేరు టీఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్ అధ్యర్యంలో పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధన కోసం మనం నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోరిగాడి వెంకటేష్, కుండే సంపత్, సారాబ్ సంతోష్, మహమ్మద్,ఎండీ షాబూ,బీదని మధు, ఎండీ ఫయాజ్, చింటూ, గందమాల యాదగిరి ప్రశాంత్, టీంకు, మాధవ్, భరత్, రాజు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## గాదరి మారయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటిసి దావుల

అర్వపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:



తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ కిషోర్ కుమార్ తండ్రి గాదరి మారయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమం మంగళవారం నల్లగొండలోని ఎమ్మెల్యే స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య,దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, గ్రామశాఖ అధ్యక్షుడు కడారి నరేష్ ,ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బందెల అర్వపల్లి. పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు

పెన్‌పహాడ్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వృద్ధులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి బి ఎస్ యు జిల్లా ఇన్చార్జి దాసరి శ్రీనివాస్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు ,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ఒగ్గు సోమన్న, ఒగ్గు ప్రవీణ్,కత్తి రవీందర్, సింగిల్ విండో డైరెక్టర్ గూడ పూరి రవి, ఒగ్గు గోపి, వైస్ టి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడపురి ఉపేందర్, గద్దల వెంకటేశ్వర్లు ,మామిడి శ్రీరాములు, ఇటీకాల శీను, ఒగ్గు లింగయ్య, కొండేటి గోపి, ఒగ్గు రాజు నారాయణ రామచంద్ర రెడ్డి వరకాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నమిల శివాలయాన్ని సందర్శించిన పడాల

రాజాపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

రాజపేట మండలం నెమిల గ్రామంలో నూతనంగా పునరుద్ధరణ చేస్తున్న శివలయాన్ని మంగళవారం బిజేపీ నాయకులు పడాల శ్రీనివాస్ సంద ర్శించారు. ఈసందర్భంగా నెమిల సర్పంచి మేకల మమతరమేష్ , గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ధర్మ గోపాల్ రెడ్డి, సిలివేరు బాలరాజు, విక్రమ్ పంతులు, ఆరే బాలస్వామి, కన్నయ్య, మాయకోటి రాజు, పోచంగళ్ల అశోక్, మంత్రి రాజు, పులి చంద్రమౌళి, ఇంద్ర పాల ఆంజనేయులు, పూసనాల రామచంద్రం, చింతపండు నర్సింహులు, గవ్వల నర్సింహులు, జెట్ట కిష్టయ్య, డొంకేన లోకేష్, పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెం మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా మామిడి విజయ్ కుమార్

అర్వపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:



జాజిరెడ్డిగూడెం మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా మామిడి విజయ్ కుమార్, ఉపా ధ్యక్షుడిగా గీస సత్తయ్య, కార్యదర్శిగా గీస ప్రవీణ్ కుమార్, డైరెక్టర్లుగా మామిడి మహేష్, మేడబోయిన పవన్, చింతల గణేష్, ఈర్ల వినయ్, మామిడి నవీన్, బండారి సైదులు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల అధికారులు ఎస్.కె బడే సాబ్, ఆనంద్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

ఆలేరు టౌన్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

ఆలేరు నగర పురపాలక 6వ వార్డు బహదూర్ పేటలో భారత స్వాతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు అధ్యర్యంలో స్థానిక బహదూర్ పేట 6 వార్డు కార్యాలయం వద్ద మంగళ వారం రోజున చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సంగి మైసయ్య, వట్టిపల్లి సిద్ధిరాజు,కుళ్ళ వెంకటేష్, కుండే సంపత్, వస్పరి బాలయ్య, జెట్ట బాలనర్సయ్య, కుళ్ళ సిద్దులు, వట్టిపల్లి రాములు, లక్ష్మణ్, పల్లె మహేష్, దింతుల కళ్యాణ్,కుళ్ళ రాంనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గాదరి మారయ్య వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)



తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ తండ్రి గాదరి మారయ్య ప్రథమ వర్ధంతిని మంగళవారం నల్లగొండ పట్టణంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నార్కెట్‌పల్లి ఎంపిపి నరేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నాయకులు కటికం సత్తయ్యగౌడ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చాడ కిషన్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొని మారయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రేఖల భద్రాద్రి, చిట్ల వెంకటేశం, మైనం శ్రీనివాస్, పాల్గొన్నారు.

## సన్న, చిన్నకారు రైతులకు సామాజిక భద్రత కల్పించాలి

మునుగోడు, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)




మునుగోడు గ్రామపంచాయితీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో ఐఎల్‌వో భాగస్వామ్యం ఎఐటియుసి ఆధ్వర్యంలో పత్తి రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. మండల ఐఎల్‌వో కోఆర్డినేటర్ చాపల శ్రీను మాట్లాడుతూ పత్తి ఉత్పత్తిలో భాగస్వాములయ్యే సన్న, చిన్నకారు రైతులు, పత్తి కూలీలకు సామాజిక న్యాయం, గౌరవ ప్రదమైన పని కల్పించాలని, రైతులు పండించిన పత్తి పంటకు గిట్టుబాటు ధర ఇస్తూ క్వింటాలుకు రూ. 15 వేలు ఇవ్వాలని, నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలన్నారు. కార్మికులు, కర్షకులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మండల అధ్యక్షుడు దుబ్బ వెంకన్న, లక్ష్మీదేవిగూడెం ఐఎల్‌వో గ్రామ కోఆర్డినేటర్ బండారి శంకర్, యువజన నాయకులు నరేష్, లక్ష్మణ్, లావణ్య, యాదమ్మ, లలిత, అండాలు, ప్రమీల, రాములు, తిరుపతి, నాగమ్మ, లింగమ్మ పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘనంగా నివాళి

దామరచర్ల డిసెంబర్ 06 (ప్రభాతవార్త)



భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా దామరచర్ల మండలకేంద్రంలో ఆయనవిగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలపార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. అందరికీ రాజ్యాంగ హక్కులు కల్పించిన ఆయన మార్గం అందరికీ అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆకారపు గోపాల్, కొము ్మ దాసు, తాళ్లపల్లి విజయ్, బత్తుల శ్రీనివాస్, ఎండి.సద్దాం, జాకిర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు సందాలశంభయ్య, బైరం గోపి తదితరులు పాల్గొన్నా ్నరు.

# నేటి యువత అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

### అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

మునుగోడు, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)



భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, ఎస్ఐ సతీష్‌రెడ్డిలు పాల్గొని సంఘ అధ్యక్షుడు పెరుమాళ్ల ప్రమోద్‌కుమార్, సంఘ సభ్యులతో కలిసి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి



నివాళులు అర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ అంటరానితనం, వివక్షతలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. మనదేశానికి దార్శనికుడు అయినటువంటి అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు సాధించాలన్నారు. అంబేద్కర్ ఆలోచనలు, అత్యంత ఆదర్శనీయమన్నారు. నేటి యువత అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారుర. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ల కృష్ణయ్య, ముచ్చపోతుల శ్రీను, దాసరి సాయికుమార్, ముచ్చపోతుల శ్రీకాంత్, ఇండ్ల నాగరాజు, రెడ్డిమళ్ల యాదగిరి, సిర్గమళ్ల రమేష్, పెరుమాళ్ల ప్రణయ్‌కుమార్, అద్దంకి వెంకటయ్య, బాల శివరాజు, ప్రతాప్, సైదులు, శ్రీరామ్, నీరుడు సైదులు, సాయి నిఖిల్, గాలి జీవన్, రాజీవ్, గోలి ప్రవీణ్, వంశీ, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి

నాంపల్లి, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లేటి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్రను బోధించి వారి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు రాజ్యాంగ పుస్తకాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్మార్ట్ కిరణ్, పల్లేటి రవి, గండు నాగేందర్‌బాబు, నరేష్, పల్లేటి గిరిబాబు, రాంబాబు, మదన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన శాసనమండలి చైర్మన్

నల్లగొండ టౌన్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)



భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుబ్బ అశోక్, సుందర్, స్వామిగౌడ్, సైదిరెడ్డి, మునాస్ వెంకన్న, వెంకటేశ్వరరావు, హరికృష్ణ, చెనగోని యాదగిరి, కుంభం గెల్వల్‌రెడ్డి, సునీల్, పుల్లయ్య, కంచర్ల గోపాల్‌రెడ్డి, సర్పంచ్ రామలచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు

దేవరకొండ, డిసెంబర్ 6, (ప్రభాతవార్త)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని మంగళవారం మండలంలోని కొండ భీమనపల్లి గ్రామ పరిధిలో ఉన్న అంబేద్కర్ హిల్స్ డబల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్ర విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఎం వి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మునుకుంట్ల వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా



అధ్యక్షులు ఎర్ర విజయ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత ,దళిత, గిరిజన ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు, నివాళులర్పించిన వారు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, కిషన్ సింగ్, ఎర్ర సైదులు, ఎర్ర నగేష్, ఎర్ర తిరుమలేష్, ఎర్ర వెంకటేష్, తిరుపతయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్, అంజి యాదవ్, కొమ్ము ఉదయ్, దర్శనం శివకుమార్, సతీష్ గౌడ్, గులాబ్ సింగ్ తదితరులు ఉన్నారు,

## రాజ్యాంగ స్ఫూర్తితో అభివృద్ధి చెందాలి

మోతె, డిసెంబర్ 6, (ప్రభాతవార్త)

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు అభివృద్ధి లోకి రావాలని పల్లెల పరివర్తన సొసైటీ చైర్మన్ పల్లెల లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 66 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 యేండ్లు గడిసిన నేటికీ రాజ్యాంగ ఫలాలు అందని ద్రాక్ష ల ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యా, వైద్యం రాజకీయ సాంస్కృతిక రంగాలలో ఇంకా పేదలు వెనక బాటుకు గురైతున్నారని చెప్పారు .అంబేద్కర్ కన్న కలలు నిజం చేయాల్సిన బాధ్యత నేటి తరం మేధావులు విద్యా వంతుల పైన ఉన్నదని ఆదిశగా అడుగులు వేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపా ధ్యాయులు మెట్టు నారాయణరెడ్డి ,ఉప సర్పంచ్ దోసపాటి రాములు ,ఉపాధి హామీ పథకం ఈ సి యడ్ల శ్రీనివాస్, టి ఏ రాము, గ్రామ కార్యదర్శి కె కల్పన, ఏఇఒ మౌనిక ,పరివర్తన సొసైటీ సభ్యులు పల్లెల రాము ,గట్టిగుండ్ల రాము ,సుధాకర్, గురువయ్య, రాంబాబు, పాల్గొన్నారు



## గ్రామాభివృద్ధికి తోడ్పడండి: సిఇవో



*అడవిదేవులపల్లి ,06,డిసెంబర్ ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గ్రామ పంచాయితీలలో ప్రజా ప్రతినిధులు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి గ్రామాభివృద్ధికి సహకరించాలని జిల్లా పరిషత్ సిఇవో ఎన్,.ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు.మంగళవారంనాడు మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో వారి ్శక తనిఖీల్లో భాగంగా ఆయన పలురికార్డులను పరిశీలించారు. అనంతరం అడవిదేవులపల్లి,ఉల్చాయపాలెం గ్రామ పంచాయితీలలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనాలలో ప్లాంటేషన్,నర్స రీలను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.మొక్కల సంరక్షణ బాధ్యతలగురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన స్వయంగా మొక్కలకు నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సూపరిండెంట్‌నరేందర్‌రెడ్డి, సిసి క్రాంతి, ఎంపిడివో మసూద్‌షరీఫ్,ఏపివో శంకర్, ఎంపివో లలిత, టిఏ జానకి,సర్పంచులు కొత్త మర్రెడ్డి,ప్రియాంక,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమం



*అడవిదేవులపల్లి ,06,డిసెంబర్ ప్రభాతవార్త:*

జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 22వ తారీఖున అనుమానిక కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించడంజరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ ఉపేందర్ తెలిపారు.మంగళవారం నాడు జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఇంటింటి కి సర్వేనిర్వహించి వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది చేపట్టారు. ఆశావర్కర్లు ప్రతిరోజు గ్రామాలలో సర్వేచేసిప్రతి కుటుంబ సభ్యులను క్షుణంగా పరిశీలిస్తారని , ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యకమ్రంలో వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## ఇనుపాములలో ఎమ్మెల్యే చిరమర్తి పర్యటన



*కేతేపల్లి,06, డిసెంబర్,ప్రభాతవార్త:*

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంగళవారం పరామర్శించారు. మండలంలోని ఇనుపాముల గ్రామానిక చెందిన జాల సత్తిరెడ్డి అనారోగ్యం తో మరణించగా మృతదేహానికి పూలమాలలు వేసినివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదేవిదంగా అనారోగ్యంతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న గ్రామానికిచెందిన కిన్నెరరాములు, దర్శనపు లింగయ్య భార్యను ఆయన పరామర్శించారు. అనంతరం జాల కృష్ణారెడ్డి కుమార్తె పాయిజన్ తీసకోవడంతో వారి కుమార్తెను పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన గోపమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి

*కేతేపల్లి,06, డిసెంబర్,ప్రభాతవార్త:*

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సిపిఎం నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొజ్జచిన్న వెంకులు,మాజి సర్పంచ్ అశోక్‌రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్థు మారయ్యా, వీరబోయిన సౌడయ్యా, మట్టి సలోమన్,దండం జోజి, ఆరోగ్య ఆనంద్ పాల్గొన్నారు.

## రామన్నపేటలో అంబేద్కర్ వర్దంతి వేడుకలు



*రామన్నపేట, డిసెంబరు6 ప్రభాతవార్త*

రామన్నపేట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేత్కర్ వర్దంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా స్థానిక అంబేత్కర్ విగ్రహానికి సర్పంచ్ గోదాసు శిరీష పృద్విరాజ్ పూలమాలవేసి నివాళ్ళర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేత్కర్ రచి ంచిన రాజ్యాంగం బడుగులకు ఆశాజ్యోతిగా నిలిచిందన్నారు.ఆదునిక ప్రపంచ చరిత్రలో మహిళాసాదికారత కోసం కేంద్ర మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన బిఆర్ అంబేత్కర్ చరిత్రలో నిలిచిపోయారన్నారు.ప్రపంచ మేదావి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేత్కర్ ముందుచూపుతో భారతరాజ్యాంగాన్ని రచించడం వల్లనే భారతదేశంలో సమస్యలకు సమాదానం ఏర్పడిందని అన్నారు.దేశంలో ఎంతో మంది పేదవర్గాల బతుకుల్లో వెలుగులు నింపిన ఆశాజ్యోతిగా మిగిలారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజి డైరెక్టర్ జెల్లా వెంకటేశ్, ఎంపిటిసి ఎండి.రెహాన్, వార్డు సభ్యులు లెంకల జ్యోతిప్రవీణ్, గొలుసుల ప్రసాద్, నాయకులు ఎండి అక్రమ్, కోట సుధాకర్, మోటె రమేశ్,రాపోలు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

*నల్లగొండ టౌన్,06, డిసెంబర్,ప్రభాతవార్త:*



పట్టణంలోని నైసా ఆసుపత్రి మూడవ వార్శికోత్స వం సందర్భంగా ఆసుపతిత్రలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచితవైద్యశిభిరాన్ని నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి , మందడి సైదిరెడ్డిలు ప్రారంభించారు. మాట్లాడుతూ ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం అభినందనీయంఅని , కరోనా సమయంలో డాక్టర్ అనిల్ చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ శిభరంలో సుమారు 500మంది నైసా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత బిపి,షుగర్,థైరాయడ్, ఎముకలు, నరాలు అస్తమా వంటి వాటికి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైరమన్ అబ్బగోని రమేష్‌గౌడ్,డాక్టర్లు అనిల్ కుమార్,దివ్య, పుల్లారావు,రమేష్, ఆర్ఎంపిలుహనుమంతరావు, డిఎస్ఎస్ చారి, బ్రహ్మాచారి,రాపోలు గజంమురళి,సదానందం,ద్రత గణేష్,ప్రమీళాదేవి,అనిత, ఆవంత్,సుంకరి మల్లేష్‌గౌడ్,పంకజ్ యాదవ్,అవని , కౌన్సిలర్లు ఎడ్ల శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకం విత్తనాలు అమ్మేవారిపై పిడి యాక్టు నమోదు చేయాలి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త*

నాసిరకం పుచ్చకాయ విత్తనాలు అమ్మి ఎలాంటి రశీదులు ఇవ్వకుండా రైతులకు లక్షల రూపాయలు నష్టపరిహారానికి కారకులైన కర్షక్ మైగ్రో ఇరిగేషన్ సిస్టం ఏజెన్సీపై డిసిఎస్ జిగ్నాగోల్డ్ కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన రైతులకు క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టి ఎకరాకు రూ. 3 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ప్రజా సంఘాల నేతలు బకరం శ్రీనివాస్, పందుల సైదులు, మానుపాటి భిక్షం, అయితగోని జనార్ధన్‌గౌడ్‌లు డిమా ండ్ చేశారు. మంగళవారం నాసిరకం పుచ్చగింజల విషయంపై రైతులతో కలిసి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ కనగల్, నిడమనూరచు మండల రెవిన్యూ ప్రాంతాలకు చెందిన రైతులు నల్లగొండలోని కర్షక్ మైక్రో ఇరిగేషన్ సిస్టం ఏజెన్సీ నుండి డిసిఎస్ జిగ్నా గోల్డ్ పుచ్చ గింజలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ సంస్థకు ఎలాంటి సీడ్స్ అమ్మే లైసెన్స్ లేదని, ఇది నేరపూరితమైన చర్య అన్నారు. తక్షణమే కలెక్టర్ స్పం దించి రైతులకు న్యాయం చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. చర్యలు తీసుకోవ డంలో నిర్లక్ష్యం వహిస్తున్న వ్యవసాయాధికారులపై కూడా చర్యలు తీసుకో వాలని, సమగ్రమైన విచారణ జరిపి సంబంధిత షాప్ యజమానిపై ఆ కంపె నీపై క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో రైతులు మేడారం సైదులు, తెరపాటి వెంకన్న, గుండెబోయిన మహేష్, మర్రి గణేష్, డి. సైదులు, సిహెచ్. ప్రవీణ్, లింగయ్య, శంకర్, గణేష్, నాగరాజు, రామన్నగౌడ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

*చండూర్ రూరల్, 06,డిసెంబర్, ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలం లోని గుండ్రాంపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కాసాల జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ఉపాధ్య క్షులు కోమటి వీరేశం,మండల ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఆంజననేయులు,మాజి సర్పంచ్ భూతరాజు ఆంజనేయులు, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు తిరుమని కృష్ణయ్యా, పందుల సోమేష్; తిరుమని శివ, ఎలవర్తి ప్రవీణ్, చేపూరి తిరుమలేష్,అనుముల కృష్ణ, పందుల యాదయ్యా,భూతరాజు శేఖర్,దామెర సహదేవ,అం.ఇ,ఎలవర్తి భాను ,తదితరులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

చండూరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘననివాళుల ర్పించారు. కార్యక్రమంలో వడ్డేపల్లి బాస్కర్, బుర్కల దశరథ, సోము లింగస్వామి, రాపోలు వెంకటేశం, చొప్పరి రాజు, ఎర్రజెల్ల నాగేందర్, సంతు,ఇడికుడ నరేందర్, కర్నాటి యాదయ్య, కర్నాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్టు నిర్మూలన, గుర్తింపు అవగాహన సదస్సు



*నాగార్జునసాగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ కమలానెహ్రూ దావఖానాలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన సదస్సు నిర్వహించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన, కుష్టు వ్యాధి గుర్తింపు ఉద్యమాన్ని నిర్వహించామని, మున్సిపాలిటీ అన్ని వార్డులో ఇంటింటికి తిరిగి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి ఏరోజు రిపోర్టున ఆరోజు ఇవ్వాలని, ఈ కార్యక్రమం 6వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహిస్తామని సర్వే ట్రైనర్ లింగయ్య తెలిపారు. ఈ కార ్యక్రమంలో వార్డు ఆఫీసర్లు నిరంజన్, చెన్నమలు ్ల, శ్రీనివాస్, విజయ్‌కుమార్, మెప్మా ఆర్‌పిలు రేణుక, వరలక్ష్మి, విశాలాక్షి, పుష్పలత, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలో ద్వితీయ స్థానం సాధించిన బీసీ గురుకుల విద్యార్థి



*నాగార్జునసాగర్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

సాగర్ బీసీ సూ ్కల్ విద్యార్థికి వైజ్ఞానిక ప్రదర్శనలో ద్వితీయస్థానం సాధించాడు. ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు నల్లగొండ డాన్‌బోస్కో పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో సాగర్ బీసీ సూ ్కల్ ఏడో తరగతి చెందిన శివకుమార్, దీపక్‌లు తయారు చేసిన రైతు విత్తనాలు విత ్తడానికి ఉపయోగించే నమునా ప్రాజెక్టుకి జూనియర్ విభాగంలో ద్వితీయ స్థానం లభించింది. బహుమతి పొందిన విద్యార్థులను ప్రిని ్సపాల్ రజనీకాంత్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## నూకల నర్సింహారెడ్డికి మాతృవియోగం

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త*

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నర్సింహారెడ్డి మాతృమూర్తి కొండమ్మ మంగళవారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల పలు పార్టీల నాయకులు సంతాపం తెలిపి నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.పానగల్లులో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్న

# ఆలేరు అభివృద్దే ధ్యేయం

## రూ.59 కోట్లతో అభివృద్ధి ప్రతిపాదనలు

## పనులకు 15 లోగా టెండర్లు

*రాజాపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:*

ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజపేట మండలంలోని చల్లూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం వ్యాప్తంగా ఇటీవలే వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు కల్వర్టులకు ప్రభుత్వానికి 59 కోట్ల రూపాయల ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. బేగంపేట వాగులో ఓవర్ బ్రిడ్జికి 9.60 కోట్లు రూపాయలు, పారుపల్లి వాగులో బ్రిడ్జికి వాగుకు 12 కోట్ల 60 లక్షలు రూపాయలు, కాల్వపల్లి వాగుకు 8 కోట్ల 6 లక్షలు రూపాయలు , రాజపేట మండల కేంద్రంలో బాక్స్ కల్వర్టుకు 84 లక్షలు రూపాయలు, మరో కల్వర్టు కు పంచాయతీ రాజ్ శాఖ నుండి నిధులు మంజూరీ అయ్యాయని ఇట్టి పనులకు టెండర్ ప్రక్రియ పూర్తికానునట్టు



చెప్పారు. నమిల అవాస గ్రామమైన పిట్టల గూడెం గ్రామానికి రెండు కిలోమీటర్ల మేరకు మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి ద్వారా స్వచ్ఛందంగా రోడ్డు వేయించామని గుర్తు చేశారు. మరో కొంత మేరకు రోడ్డును పట్టే దారులను ఒప్పించి పూర్తి పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతిపక్షాలు పార్టీలు అభివృద్ధిని అడుకున్నా అభివృద్ధిలో తగ్గేదే లేదని సవాల్ చేశారు. ప్రతిపక్ష పార్టీలు అమర్యాదగా ప్రవర్తిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కాంగ్రెస్, బిజెపి, వైఎస్ఆర్సిపి పార్టీలు చేతకాని దద్దమ్మ మాటలు మాట్లాడడం మానుకోవాలని పలికారు .బిజెపి కాంగ్రెస్ నాయకులకు ఢిల్లీలో బాస్ ఉంటాడని తెలంగాణ బాస్ కేసీఆర్ అని కొనియాడారు. బిజెపి నాయకులు దమ్ముంటే మీరు అధికారం చేపట్టే రాష్ట్రాలలో తెలంగాణ పథకాలను ఆమలు చేసి చూపించాలని సత్తా నిరూపించుకోవాలన్నారు. ప్రతిపక్షాలు కళ్ళు తెరిచి చూస్తే ఆలేరులో జరిగిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలంతా పూర్తి సహకారం అందిస్తు న్నారన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నిలుపుతున్నామన్నారు. జెడ్పిటిసి చామకూర గోపాల్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సంధిల భాస్కర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ ఆర్కాల గాల్ రెడ్డి, రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ కుమార్ గౌడ్, ఎస్ సి సెల్ నాయకులు నీరటి బాలనర్సయ్య, రఘునాథపురం సర్పంచి గుర్రం శ్రవణ్ కుమార్ ,కటకం వెంకటేష్, నర్సింగరావు, బాలరాజు, మంత్రాల సుమన్, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, ఎర్ర గోకుల రాజు తదితరులు పాల్గొన్నారు

# అన్నదాతలకు అండగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

### తెరాస మండల అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్

### పిఎసిఎస్‌సి చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి

*మోతె, డిసెంబర్ 6, ప్రభాతవార్త:*

దూర ప్రాంతాలకు వెళ్లి మోసపోయే రోజులు పోయాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్నదాతలకు అండగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాయని తెరాస మండల అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ , సిరికొండ పిఎసిఎస్‌సి చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నామవరం స్టేజి వద్ద బిక్య తండా



రైతు ఉత్పత్తుల మరియు మార్కెటింగ్ సేవలు పరస్పర సహాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా ఉండి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని రైతుభీమా, రైతుబంధు, 24గంటల విద్యుత్ సరఫరాతో పాటు ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను తమ గ్రామాల్లోనే ఏర్పాటు చేసి రైతులు ఎదుర్కొనే దళారీ మోసాలను నివారించి, రవాణా ఖర్చులు, వ్యయ ప్రయాసలు తగ్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల పార్టీ ఉపాధ్యక్షులు దేవుల,పిట్టల నగేష్, కార్మికుల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మాత్రు నాయక్, కిసాన్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ,సర్పంచులు బుక్య బాబు, ఝాన్సీ, స్వాతి నాగార్జున, ఎంపీటీసీ భాస్కర్ లలిత,ఏఈఓ కార్తీక్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న గొంగిడి సునీత

*రాజాపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:*



రాజపేట మండలం చల్లూరు గ్రామంలో అయ్యప్ప మాల ధారణ భక్తుడు సామల రమేష్ మంగళవారం నిర్వహించిన పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. గురుస్వామి పెండెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా సామల రమేష్ నివాసగృహము ముందు ప్రత్యేక టెంట్ ను ఏర్పాటు చేసి పూజా కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి పాల్గొన్నారు. స్వామివారి దర్శనం చేసుకుని పూజలు జరిపారు. అనంతరం అయ్యప్ప మాల ధారణ భక్తులు ప్రజలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పడిపూజ సందర్భంగా ప్రాంతమంతా స్వామివారి నామస్మరణతో మార్మోగింది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ అన్నదాన ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ ఆర్కాల గాల్ రెడ్డి, జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, విజిలెన్స్ కమిటీ సభ్యులు సంధిల భాస్కర్ గౌడ్, టిఆర్ఎస్వి అధ్యక్షులు పల్లె సంతోష్ కుమార్ గౌడ్, గాడి పల్లి శ్రవణ్,కటకం వెంకటేశం, బాలరాజు, నర్సింగరావు, ఎర్రగోకుల రాజు, సుమన్ తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘననివాళి

*రాజపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:*

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ కి మంగళవారం ఘన0గా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహనీయుని ఆశయ సాధనకు అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చింతల



దేవదాస్, ఉపాధ్యక్షులు మల్యాల భరత్, ప్రధాన కార్యదర్శి చింతల సాయికుమార్, స్థానిక సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మా శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ ఎర్రగోకుల కృష్ణ, బీజేపీ యాదాద్రి బువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నేమీల మహేందర్ గౌడ్, వార్డు మెంబెర్ ఎర్రగోకుల జశ్వంత్, విజిలెన్స్ బోర్డు మెంబర్ సందిల భాస్కర్ గౌడ్, కుమ్మరి లక్ష్మణ్, చింతల కిష్టయ్య, కూతురు లింగం, ఎర్రగోకుల హనుమంత్, ఎర్రగోకుల వినోద్, ఔఖీఔ ఫౌండేషన్ ఎర్రగోకుల నాగార్జున, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జుకంటి ప్రవిణ్, కోఆపరేటివ్ వైస్ ఛైర్మన్ కాకళ్ల ఉపేందర్, సంగెం మధు, ఎర్రగోకుల చంద్రయ్య,బిర్రు సురేష్, మెకానిక్ నరేందర్, గజంహరి, గవ్వల సిద్దేశ్వర్, కొత్త సదానందం, మ్యాదరి ప్రవీణ్, గొల్లపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఐక్యత చాటుదాం

*ఆలేరు టౌన్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:*



బీసీల ఐక్యత చాటాలి అని బీసీ సంక్షేమ సంఘం ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు పెరపు రాములు అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో బిసి విద్యార్థి యువజన పోరు యాత్రలు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.బీసీ విద్యార్థి యువజన పోరుయాత్రలు భాగంగా డిసెంబర్ 2న నుండి 8 తేదీ వరకు పాలమూరు నుండి పట్నం వరకు 33 జిల్లాల 80 నియోజకవర్గాలలో జరిగే పోరు యాత్రలో ప్రతి ఒక్క బీసీ పాల్గొని మన సత్తా చాటుదాం మన రాజ్యాధికారానికి పునాదులు వేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీసీ సంఘం గుట్ట మండల అధ్యక్షులు వెంకట చారి, బీసీ సంఘం జిల్లా మహిళా అధ్యక్షులు ఝాన్సీ, జుకంటి ఉప్పలయ్య, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, కుళ్ళ సత్తయ్య, సిద్దులు, వస్పరి స్వామి, బాలయ్య, ఎగ్గిడి లక్ష్మణ్, కుళ్ళ రాంనర్సయ్య,ఎగ్గిడి శ్రీశైలం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

*రాజాపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణంలో ఈనెల 11న నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దిడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ సభకు పార్టీల కతీతంగా హాజరై విజయవంతం చేయాలని, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గవ్వల నర్సింహులు పిలుపునిచ్చారు. మంగళవారం రాజపేట మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో ఈ సమావేశం నిర్వహించారు. బీసీ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ తో కలిసి సభకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కురుమలకు జనాభా దామాషా ప్రకారం వివిధ రంగాల్లో రావాల్సిన వాటా కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కొమరయ్య జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని కురుమలు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం నాయకులు కాకర్ల ఉపేందర్, చీర మహిపాల్, రేగు సిద్ధులు, గౌర బక్కయ్య, గుంటి శ్రీనివాస్, గవ్వల సిద్దేశ్వర్, మర్ల సిద్ది ఎల్లయ్య ,పుప్పాల నరసయ్య, దయ్యాల శ్రీను, చిన్నం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


# బీసీల ఐక్యత చాటుదాం

*ఆలేరు టౌన్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:*

బీసీల ఐక్యత చాటాలి అని బీసీ సంక్షేమ సంఘం ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు పెరపు రాములు అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో బిసి విద్యార్థి యువజన పోరు యాత్రలు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.బీసీ విద్యార్థి యువజన పోరుయాత్రలు భాగంగా డిసెంబర్ 2న నుండి 8 తేదీ వరకు పాలమూరు నుండి పట్నం వరకు 33 జిల్లాల 80 నియోజకవర్గాలలో జరిగే పోరు యాత్రలో ప్రతి ఒక్క బీసీ పాల్గొని మన సత్తా చాటుదాం మన రాజ్యాధికారానికి పునాదులు వేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీసీ సంఘం గుట్ట మండల అధ్యక్షులు వెంకట చారి, బీసీ





సంఘం జిల్లా మహిళా అధ్యక్షులు ఝాన్సీ, జుకంటి ఉప్పలయ్య, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, కుళ్ళ సత్తయ్య, సిద్దులు, వస్పరి స్వామి, బాలయ్య, ఎగ్గిడి లక్ష్మణ్, కుళ్ళ రాంనర్సయ్య,ఎగ్గిడి శ్రీశైలం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి డిసెంబర్ 06 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

కొండమల్లేపల్లి,06, డిసెంబర్,ప్రభాతవార్త:



దేవరకొండ పట్టణంలోని ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.దేవరకొండ ఎమ్మెల్యేరవీంద్రకుమార్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమాజంలోని ప్రజలందరి పక్షాన పోరాడి హక్కులు ప్రసాధించారని అన్నారు. ఈ కార్యక్రమంతలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న, నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎం. భిక్షపతి, ఉపాధ్యక్షులు యేకుల సురేష్; జిల్లా అడ్వైజర్ యేకుల రాజారావు, కంబాలపల్లి వెంకటయ్య, జిల్లా నాయకులు అందుగుల లక్ష్మీనారాయణ,గంజి శ్రీను, సతీష్; దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్; కొండమల్లేపల్లి కన్వీనర్ గోపాల్ ,సర్పంచ్ కుంభం శ్రీనివాస్,జెడ్పిటిసి సలహాదారు యుగంధర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జన్మదిన వేడుకలు

తుంగతుర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో మంగళవారం సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు కేక్ కట్ చేసి మాట్లాడుతూ నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాడి కొండ సీతయ్య, గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, ఎంపిటిసి చెరుకు సుజనా పరమేష్ , పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,సాయిలు, పులుసు వెంకటనారాయణ, గునిగంటి సంతోష్,కటకం సూరయ్య ,జలంధర్, దిడ్డ నాయక్, మల్లెపాక వెంకన్న, వంశి గౌడ్ , అక్కినపల్లి రాములు, నాగమల్లు, రాములు రవికుమార్, బొంకూరి నాగయ్య, ఎల్లయ్య, మద్దెల వీరయ్య, గోపగాని వెంకన్న, గిరి ,నరేష్,సురేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ

ఆత్మకూరు (యస్ ), డిసెంబర్ 6, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నిమ్మికల్లు గ్రామంలో కన్య స్వామి జటంగి లింగస్వామి ఇంట్లో మంగళవారం జరిగిన అయ్యప్ప పడిపూజ లో డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ పాల్గొని ఘనంగా స్వామి వారికి అభిషేకం, భజన కార్యక్రమాలు, పడి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు అబ్బోజు బ్రహ్మచారి జటంగి రామ నర్సు గంగరబోయిన మధు శారదగుండ్ల వెంకన్న జేరుపోతుల సైదులు, అయ్యప్ప స్వాములు, సివిల్ స్వాములు తదితర పాల్గొన్నారు.

# చేతగాని పార్టీలు తెలంగాణలో మాట్లాడడం విడ్డూరం

### ప్రజలే టిఆర్ఎస్‌కు ప్రభువులన్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

రాజపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

దేశంలోని ఇతర రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ వైఎస్సార్ సీపీ పార్టీలు తెలంగాణ రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వ పథకాలు అమలుచేసి ప్రజలపై ఉన్న తమ ప్రేమను చాటుకోవాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సవాల్ చేశారు మంగళవారం రాజాపేట మండలం చెల్లూరు గ్రామంలో ఆమె మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు అనవసర ఆందోళనలు చేస్తున్నారని ఆరోపించారు ప్రజల నుండి ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ వారి శ్రేయస్సు కోసమే నిరంతరం పాటుపడుతోందని ఇది గిట్టని కుటిల రాజకీయం చేస్తున్న పార్టీలు సలహాలు ఇవ్వడం మాని రాద్ధాంతాలు చేస్తున్నారని అన్నారు తెలంగాణ అభివృద్ధి ప్రజల సంక్షేమం కోరేవారు ప్రభుత్వానికి సలహాలు ఇచ్చి సహకరించాలని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



వి ా త్ వ్ర పలికారు ఎన్ని అవంతరాలకు పాల్పడిన ప్రజల కోసం వెను కడుగు వేయబోమని తెలంగాణ ప్రజలు చైతన్యం కల వారని అన్ని గమనిస్తూనే ఉనాన్నరని అనాన్నరు రెండు సంవత్సరాల కరోనాకాలం వల్ల ఆర్థికంగా ఇబ్బంది పడ్డ ప్రభుత్వం ఏ పథకాలను ఆపలేదని మరోసారి గుర్తు చేశారు ప్రజల సంక్షేమం కోరుతూ పాలిస్తున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్న పార్టీలు ఇకనైనా బుద్ధి మార్చుకోవాలని అన్నారు ఆంధ్రప్రదేశ్లో పథకాలు అమలు చేయలేని స్థితిలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టివేసిన వైయస్సార్సీపి ప్రభుత్వాన్ని చక్కదిద్దుకోలేని షర్మిల తెలంగాణలో మాట్లాడుతున్న వ్యవహరిస్తున్న తీరు హాస్యాస్పదంగా ఉందన్నారు సఖ్యత లేని కాంగ్రెస్ పార్టీ మునుగోడులో స్రవంతి కి పార్టీ టికెట్ ఇచ్చి మోసం చేశారని హుజురాబాద్ లో అమ్ముడుపోయారని ఆరోపించారు మతాలను రెచ్చగొట్టే విధంగా రాష్ట్రంలో అశాంతికి బిజెపి పార్టీ కారణం అవుతూ రాష్ట్రంలో పార్టీ వ్యవహారం తీరు రహితంగా ఉందన్నారు తెలంగాణ బిజెపి ఎంపీలు ఒక్క పైసా కూడా రాష్ట్రం కోసం మంజూరి చేయించలేదని ఆమె ఆరోపించారు ఆ మూడు పార్టీలు చేస్తున్న పాదయాత్రలో దీక్షలు నిరసనలు అర్థరహితంగా ఉన్నాయని విమర్శించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సంధిల భాస్కర్ గౌడ్, టిఆర్ఎస్వి మండల శాఖ అధ్యక్షులు పల్లె సంతోష్ కుమార్ గౌడ్, రఘునాథపురం సర్పంచి గాడి పల్లి శ్రవణ్ కుమార్, మాజీ సర్పంచి రామిండ్ల నరేందర్ ,మదర్ డైరీ డైరెక్టర్ ఆర్కాల గాల్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు నీరటి బాల నర్సయ్య, కటకం వెంకటేష్, బాలరాజు, నర్సింగరావు, మంత్రాల సుమన్, ఎర్ర గోకుల రాజు తదితరులున్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి దిక్సూచి

### -తెరాస మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్

మోతె, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం 'దేశానికి దిక్సూచి 'అని, ఆయన సేవలు మరువలేనివని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు . అనంతరం పాఠశాల లోని 10 ,వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు బహుకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ న్యాయకోవిదుడు, రాజనీతిజ్ఞుడు, ఆర్థికవేత్త,భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక



పాత్రదారి, అంటరానితనం, వివక్షపై అలుపెరుగని పోరాటాలు చేసిన గొప్ప యోధుడు. సర్వ సమాన హక్కుల సంరక్షకుడు. భారతరత్న అంబేద్కర్ అని ,రాజ్యాంగ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసి తన నిర్మాణంలో గొప్ప రాజ్యాంగాన్ని దేశానికి అందుబాటులోకి తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. రాజ్యాంగం లేని భారత దేశాన్ని ఊహించుకోలేం అని దేశ భవిష్యత్, ప్రజల కోసం అంబేద్కర్ సారథ్యంలో అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగంతోనే అందరికి ప్రతి ఫలాలు లభిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు జిల్లపల్లి ముత్తయ్య, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పిట్టల నాగేష్, దేవుల నాయక్, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు షేక్ జానీ పాషా, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇండ్ల వెంకటేశం, బొల్లం వెంకన్న యాదవ్, యూత్ మండల కార్యదర్శి కలకొండ చంటి, మేకల ఉపేందర్ యాదవ్, స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లపల్లి శివకృష్ణ, పిడమర్తి సాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ నరసయ్య, ఉపాధ్యాయులు రామారావు, శైలజ, లక్ష్మి, తదితులున్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: ఎస్సై అంజిరెడ్డి

అర్వపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:



విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అర్వపల్లి ఎస్సై అంజిరెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా ఎస్పీ ఎస్ రాజేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు షీ టీమ్ ఇన్చార్జ్ సూర్యాపేట డిఎస్పి పరిక నాగభూషణం ఆధ్వర్యంలో మండల పరిధిలోని అర్వపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాల, తిమ్మాపురం గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మహిళల భద్రత, సైబర్ నేరాలు పై పోలీస్ కళాబృందం,షీ టీమ్స్ , భరోసా సెంటర్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం షీ టీం,మహిళా భద్రత రక్షణ, సైబర్ నేరాలపై ఆటపాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కృష్ణమూర్తి , సూర్యాపేట షీ టీం ఇన్చార్జ్ పాండు నాయక్ ,షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ యల్లారెడ్డి, జాఫర్,మహిళా కానిస్టేబుల్ సాయిజ్యోతి, శివరాం , భరోసా సెంటర్ రజిత, సునీత , తిమ్మాపురం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అర్వపల్లి కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ నాగరాణి,పోలీస్ కళాబృందం యల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ ,గురు లింగం, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేద దళితులకు దళిత బంధు ప్రకటించాలి

తుంగతుర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

అర్హులైన పేద దళితులను గుర్తించి దళిత బంధు ప్రకటించాలని గొట్టిపర్తి గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు మంగళవారం రోజున మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శించి అనంతరం ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా



పలువురు దళితులు మాట్లాడుతూ గ్రామంలో నేటి వరకు కనీసం మాకు ఇల్లు లేవని, ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకం పెడితే, గ్రామంలో కొంత మంది నాయకుల పేర్లు మాత్రమే రాసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ పేద దళిత కుటుంబాలను గుర్తించి ,దళిత బంధు పథకంలో పేర్లను, అధికారులు ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చింతకుంట్ల సైదులు, మహేష్, సైదులు ధనమ్మ స్వప్న, యాకమ్మ, శంకర్ చంద్రమ యాకయ్య సరిత ఎల్లయ్య నరసయ్య అవిలమ్మ తదితర గొట్టిపర్తి దళిత కుటుంబాలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్

***చిట్యాల రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త***

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను మండలంలోని గుండ్రాంపల్లి, వెలిమినేడు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్రాంపల్లి గ్రామంలోని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ వద్ద సంఘం అధ్యక్షుడు బుస్సు మధుసూదన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారతజాతి గరి వ్వంచదగిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన ఆశయసాధనలో ప్రతి ఒక్కరు పునర ంకిత ం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సిం హ, ఎంపిటిసి దుబ్బ పద్మ కుమరస్వామి, గోపగోని నర్సింహ, అంబాల ప్రవీణ్, బొడిగె బాలరాజు, మారగోని అంజయ్య, కాసర్ల నర్సింహ, ఎఎన్ఎం పార్వతి, మాయిని ఈశ్వరయ్య, బుస్సు ఊషయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వట్టిమర్తి గ్రామంలో అంబేద్కర్ వర్ధంతిని గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అలాగే పాలకవర్గ సభ్యులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పలువురు మాట్లాడారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో పంచాయితీ కార్యదర్శి ఉప్పునూతల నర్సింహ, వార్డు సభ్యులు సిరిపంగి గోపాల్, నర్రా రాములమ్మ, మునుగోటి భాగ్యలక్ష్మి, పల్లపు భీమయ్య, దూదిగామ సత్తయ్య, మునుగోడు సత్తయ్య, మేడి హరికృష్ణ, శంకర్, శ్రీను, నర్సింహ, శేఖర్, వీరస్వామి, ప్రకాష్, హరీష్, బుచ్చిరెడ్డి, మహేందర్, హరికృష్ణ, శివసాయి పాల్గొన్నారు.

**ఐద్వా ఆధ్వర్యంలో:**

మండలంలోని వట్టిమర్తి గ్రామంలో అంబేద్కర్ వర్ధంతిని ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. మహిళా హక్కుల సాధనకై పోరాడి, పదవినే త్యాగం చేసిన అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయడమే ఆయనకకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కందుల అనిత, శీలా రాణమ్మ, లెంకల రేణుక, కృష్ణవేణి, మేడి సుమలత, అశ్విని, శిరీష, రమణ, నిర్మల పాల్గొన్నారు.



# డా.యరగాని హరికృష్ణకు యువ ఆచార్య అవార్డ్

***హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 06 ప్రభాతవార్త***

మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన యరగాని హరికృష్ణ స్థానిక అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. బ్రెయిన్ ఓ విజన్ సంస్థ స్థాపించి 10 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా దేశంలోని అన్ని రాష్ట్రాలలో బోధన పరిశోధనలో ప్రతిభ చూపించిన అధ్యాపకులకు భారత్ ఎడ్యుకేష న్ ఎక్స్‌లెన్స్ అవార్డును ప్రదానం చేశారు. డా.హరికృష్ణ తన అధ్యాపక వృత్తి పట్ల ఉన్న నిబద్ధతతో పరిశోధన లతో, పట్టుదల భోధనలో నైపుణ్యం ఈ అవార్డ్ ఎంపిక చేయడానికి దోహద పడింది. ఉస్మానియా యూనివర్సిటీ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడు్యకేషన్ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీస ర్ డా.బుద్ధ చంద్రశేఖర్, తెలంగాణ రా ష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ ప్రొపెసర్ సయ్యద్ పెనూల్, హుస్సేన్‌జీ, ఎన్‌టియురెక్టార్ ప్రొఫెసర్ గోవర్దన్, బ్రెయిన్ విజన్ పీఈవో



గణేష్, నాగ తదితరులు హాజరయ్యారు. డా.యరగాని హరికృ ష్ణ యువ ఆచార్య అవార్డుకు ఎంపిక కావడం పట్ల అతని మార్గదర్శకులు ప్రొఫెసర్ రామ్మూర్తి, అనురాగ్ కళాశాల బృందం, కుటుంబ సభ్యులు, బూరుగడ్డ గ్రామపెద్దలు హర్ష ం వ్యక్తం చేశారు.

# బిజెపి నేతలు అబద్ధాలు మానుకోవాలి

***తిరుమలగిరి డిసెంబర్ 06 ప్రభాతవార్త***

తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధిపై బిజెపి నేతలు అబద్ధపుకోరు మాటలతో రాద్ధాంతం చేయడం మానుకోవాలని తిరుమలగిరి మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలుకృషి చేస్తున్నారనా న్నరు. తుంగతుర్తిలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం గురించి అసెంబ్లీలో మాట్లాడారని, ఆస్పత్రి మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న విషయాన్ని అసెంబ్లీలో ప్రకటించారని గుర్తు చేశారు. ఆస్పత్రి



మంజూరు కోసం రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావును కూడా ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ కలిసారని, ఆస్పత్రి త్వరగా ఏర్పాటు అయ్యేలా కృషి చేయాలని మంత్రిని కోరినట్లు స్రవంతి వివరించారు. వివాదాలు, విమర్శల కోసమే 100 పడకల ఆస్పత్రి పేరుతో బిజెపి నేతలు ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. అభివృద్దిని అడ్డుకునేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయన్నారు. ఎని న్ని కుట్రలు చేసినా సిఎం కెసిఆర్, కెటిఆర్ నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ది కోసం ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ పని చేస్తారని స్పష్టం చేశారు.

# సాయిలును పరామర్శించిన కాసం వెంకటేశ్వర్లు

***చిట్యాల, డిసెంబర్ 6 ప్రభాతవార్త***

భారతీయ జనతా పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, చిట్యాల మున్సిపాలిటీలోని పదో వార్డుకు చెందిన పురం ప్రశాంత్ తండ్రి పురం సాయిలు ఇటీవల కాలు విరిగిపోవడంతో హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత ్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. మంగళవారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు భాదితుడిని పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చికిలంమెట్ల అశోక్, మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ, మాన శ్రీనివాస్, బొడిగె లక్ష్మయ్యగౌడ్, గంజి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

***తిరుమలగిరి డిసెంబర్ 06 ప్రభాతవార్త***

భారత రాజ్యాంగ నిరా ్మత డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని సామాజిక సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం తెలంగాణ చౌరస్తాలో సామాజిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దళిత,బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించి రాజకీయ, ఉద్యోగ రంగాలలో అవకాశం కల్పించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు కందుకూరి సోమన్న, కందుకూరి శ్రీను,చల్లగుండ్ల సోమయ ్య, పత్తేపురం యాదగిరి, బుక్కరాజు తిరుపతి, రవీందర్ తదతరులు పాల్గొనా న్నరు.

# హెల్త్ క్యాంప్ నిర్వహణ

***నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 06 ప్రభాతవార్త***

నింగి నేల మేము సైతం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మేఘ హెల్త్‌కా ్యంప్‌ను నేరేడుచర్ల మండలం ముకుందాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించారు. జనమైత్రి ఫౌండేషన్, ఇఎన్‌టి ఆస్పత్రి హైద్రాబాద్ డాక్టర్ మునీర్, మిర్యాలగూడ ఆస్పత్రి వారి సిబ్బంది సహకారంతో ముకుందాపురం గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. నింగినేల మేముసైతం ఆర్గనైజేషన్ వ ్యవస్థాపకులు లక్కుమళ్ల గోపయ ్య పుట్టిన రోజు సందర్భంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. గ్రామంలోని పేదలకు, వృద్ధులకు, వికలాంగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, సామేల్, కొమరాజు నారాయణ, పలె ్ల భాస్కర్, పల్లె సుదర్శన్ తదితరులు పాల్గొనా న్నరు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు గాయాలు

***తిరుమలగిరి డిసెంబర్ 06 ప్రభాతవార్త***

మున్సిపాల్టీకేంద్రంలోని పాత గ్రామంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమా దంలో ఇద్దరు విదా ్యర్థులకు గాయాలయ్యాయి. ప్రత్యక్షసాక్షులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు భోజన సమయంలో మంచి నీటిని తాగేందుకు నిమ్మల స్వాతి, కొమ్ము శిగ్ధ శ్రీ రోడ్డు దాటుతుండగా బైక్ ఢీ కొట్టింది. దీంతో స్వాతి తలకు బలమైన గాయం కాగా, శిగ్ధ శ్రీకి స్వల ్ప గాయాలయ్యాయి. గాయపడిన విద్యార్థులను ఆస్పత్రికి తరలించారు. విద్యార్థులను ఢీ కొట్టిన మునగాల రాజు మద్యం సేవించి బైక్ నడుపుతున్నాడని తెలిపారు. పోలీసులు రాజును అదుపులోకి తీసుకున్నారు.



# పెంచికల్‌దిన్నలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

***నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 06 ప్రభాతవార్త***



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, రచన కమిటి చైర్మన్, భారత రత్న డా.బీమ్‌రావ్ అంబేద్కర్ 66వ వర్ధంతిని ఘనంగా జై బీమ్ కమిటి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి జై బీమ్ కమిటి అధ్య ఊట్కూరి సైదులు, ప్రధాన కార్యదరి ్శ సిద్దపంగ సైదులు పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా భారత దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్‌పిఎస్ జిల్లా ఉపా ధ్యక్షులు ఎడవెల్లి చంద్రయ ్య, టిఆర్ఎస్ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహారావు, ఊట్కూరి సైదులు, ఎడవెల్లి రాహుల్, పి.సాయి, సిపిఎం గ్రామకార్యదర్శి అలా ్వల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు కథా రచన మెళకువలపై శిక్షణ

***చిట్యాల రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త***

నల్లగొండ కథా పాఠశాల ఆధ్వర్యంలో పిల్లలకు కథలు రాయడంలో మెళకువల కోసం బాలల కథల బడి అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ సమన్వయకర్తలు పెరుమాళ్ల ఆనంద్, పొట్టబత్తుల రామకృష్ణలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 11న మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ప్రారంభ సమావేశంలో ప్రముఖ యోగా గురువు మాదగాని శంకరయ్య విశిష్ట అతిథిగా పాల్గొంటారని, అనంతరం మొదటి పీరియడ్‌లో కథలు ఎలా రాయాలి అనే అంశంపై కథా రచయిత్రి ఉప్పల పద్మ, రెండో పీరియడ్‌లో కథలో ఏ విషయాలు ఉండాలి అనే అంశంపై జర్నలిస్టు పాటి మోహన్‌రెడ్డి, మూడవ పీరియడ్‌లో కథలో భాష ఎలా ఉండాలి అనేక అంశంపై పాఠ్య పుస్తక రచయిత సాగర్ల సత్తయ్య, 4వ పీరియడ్‌లో మచ్చుకు కొన్ని కథలు - పరిశీలన అనే అంశంపై సాహితీ విమర్శకులు డాక్టర్ మండల స్వామి భోధించనున్నారు. 5వ పీరియడ్‌లో మనమూ కథలు రాసేద్దాం అనే అంశంలో పిల్లలతో కథలు రాయించనున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమ పర్యవేక్షకులుగా పగిడిపాటి నర్సింహ, దాసరి శ్రీరాములు, కోర్సు డైరెక్టర్‌గా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డోకూరి శ్రీనివాసరెడ్డి వ్యవ హరించను న్నారని, ముగింపు కార్యక్రమంలో విశిష్ట అతిథిగా కళాశాల తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కౌండిన్య పాల్గొనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల ఉమ్మడి జిల్లా విద్యార్థులు పాల్గొనవచ్చని, మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# టిఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలే దేశానికి ఆదర్శం

**ఎమ్మెల్యే రవీంద్రకుమార్**
**కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్**
**టిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు**

*కొండమల్లేపల్లి,06, డిసెంబర్,ప్రభాతవార్త:*

సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు,రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని,టిఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలే దేశానికి ఆదర్శం అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని బుడోని తండాకు చెందిన 120 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌ది అని గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త నిబద్ధతో నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యంకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దస్రునాయక్; పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజి ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, రమావత్ లాలు నాయక్,టిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు తులసీరామ్, మూడావత్ పాండు,చ వంకూనత్ బిక్కురావుల వెంకటయ్య, సత్యనారాయణ, వెంకటేష్ నాయక్, బాలు నాయక్, శంకర్‌నాయక్ సర్ధార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్దంతి



*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 06 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ 66వ వర్ధంతిని మంగళవారం నేరేడుచర్లలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంజమూరి రాములు, ఇంజమూరి మల్లయ్య, సుదర్శన్, సైదిరెడ్డి, నన్నెపంగ లక్ష్మి, భరత్, ఇంజమూరి రాజేష్, పోకబత్తిని రాజేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.సిపిఎం ఆధ్వర్యంలో .. డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక అరిబండి భవన్‌లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సిపిఎం పార్టీ నాయకులు కుంకుతిరుపతయ్య, ఆనగంటి మీనయ్య, నీలా రామ్మూర్తి, జొన్నలగడ్డ వెంకన్న, పాతూరి శ్రీనివాసరావు, కోటయ్య, వెంకన్న, బోడేపల్లి వెంకటేశ్వర్లు, సత్తు కోటయ్య, సత్తు వెంకన్న, బొల్లేపల్లి శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ..**

రాజ్యాంగ రచయిత, కుల వివక్షతకు, అంటరానితనానికి వ్యతిరేకం గా పోరాడిన డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండ అంజయ్య, కుంచం రాములు, బిసి హక్కుల సాధన సమితి నాయకులు కేతావత్ రాంప్రసాద్, మీసాల చందు తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు లయన్స్‌క్లబ్ ఆపన్న హస్తం

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 06 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో వీధుల వెంట గంపలు ఎత్తుకొని వ్యాపారం చేసుకుంటున్న ఇరువురు మహిళలకు మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.20 వేలు విలువ గల రెండు తోపుడు బండ్లను పంపిణీ చేసి అపన్న హస్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక పట్టణంలో వీధుల వెంట గంపలలో మోసుకుంటూ కూరగాయలు, పండ్లు విక్రయించి కుటుంబాలను పోషించుకుంటున్న నిరుపేద మహిళలకు లయన్స్‌క్లబ్ సభ్యుడు తాటికొండ జానకిరామిరెడ్డి కుమారుడు సందీప్‌రెడ్డి జ్ఞాపకార్ధం, రాగిరెడ్డి వెంకటరెడ్డి కుమారుడు మోహన్‌రెడ్డి జ్ఞాపకార్థం రెండు తోపుడు బండ్లను విరాళంగా ఇవ్వగా నేడు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జిలకర రామస్వామి, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకర క్రాంతికుమార్, బట్టు మధు, కందిబండ శ్రీనివాసరావు, లయన్స్‌క్లబ్ సభ్యులు లింగనబోయిన రామకృష్ణ, బొల్లూరి శ్రీనివాసరావు, చిత్రం విశ్వనాధం, కర్రి సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీలను పూర్తి చేయాలి

*హుజూర్‌నగర్ డిసెంబర్ 06 ప్రభాతవార్త*



పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో నేషనల్ హైవే అధారిటీ ద్వారా నిర్మాణం చేస్తున్న సైడ్ డ్రైనేజీల నిర్మాణం అసంపూర్తిగా ఉన్నాయని వెంటనే వాటిని పూర్తి చేయాలని టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ ఎండి. అజీజ్‌పాషా కోరారు. మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీలను పరిశీలించారు. కొన్ని నెలలుగా ఈ డ్రైనేజీలలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి నీరు బయటకు వస్తున్నా సంబంధిత అధి కారులు పట్టించుకోకపోవడంతో దుకాణదారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. తక్షణమే నేషనల్ హైవే అధారిటి అధికారులు, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో డ్రైనేజీ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో జక్కుల మల్లయ్య, ముశం సత్యనారాయణ, జింజిరాల సైదులు, సుదర్శన్, జగన్, లింగరాజు, చారి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 06 ప్రభాతవార్త*



ట్రాఫిక్ నియమాలపై అందరు అవగాహన కలిగి ఉండాలని సిఐ రామలింగారెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాల ఆధ్వర్యంలో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ ధరించాలన్నారు. అనంతరం పాఠశాల వద్ద నుండి పట్టణంలో ర్యాలీ నిర్వహించి స్థానిక ఇందిరాసెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎస్ఐ వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ పోసాని వెంకట నారాయణరావు, ఉమేష్, ప్రేమ్‌సాగర్, వెంకటరెడ్డి, అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన ఘంటసాల శత జయంతి ఉత్సవాలు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 06 ప్రభాతవార్త*



డిసెంబర్ 4న ఘంటసాల జయంతి సందర్భంగా పట్టణంలో స్పందన నాట్య కళా మండలి అధ్యక్షులు కొట్టు లక్ష్మి నారాయణ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఘంటసాల శత జయంతి ఉత్సవాలు మంగళవారం ముగిసాయి, ఈసందర్భంగా నిర్వహించిన ఘంటసాల పాటల పోటీలలో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి బుర్రా వెంకటేశ్వర్లు రూ.5 వేలు, 2వ బహుమతి కొమ్ము నర్సయ్య రూ.4 వేలు, 3వ బహుమతి ఏపూరి జయరాజు రూ.3 వేలు, 4వ బహుమతి వెంకటేశ్వర్లు రూ.2 వేలు, 5వ బహుమతి తిరుమలగిరి వెంకటేశ్వర్లు రూ.1,000లు అందజేశారు. వీరితోపాటు మరో 18 మంది కళాకారులకు కన్సోలేషన్ బహుమతులతోపాటు షీల్డ్, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఉత్సవాల నిర్వహణకు సహకరించిన దాతలను కళాకారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గొట్టె వెంకటరామయ్య, ధర్మూరి వెంకటేశ్వర్లు, ధూళిపాళ రామకృష్ణప్రసాద్, వెంకటేశ్వర్లు, లింగయ్య, సైదా, శ్రీను, సత్యనారాయణ, కళాకారులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన కావేరిని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ జయబాబు

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 06 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని ఎన్‌టిఆర్‌నగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి, సోదరుడిని కోల్పోయితీవ్ర గాయాల పాలై హైద్రాబాద్‌లోని మాక్స్‌కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పిల్లలమర్రి కావేరిని మంగళవారంమున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు పరామర్శించారు. కావేరి ఆరోగ్య పరిస్థితి గురించి ఆస్పత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

*మఠంపల్లి డిసెంబర్ 06 ప్రభాతవార్త*



రాజాజ్యంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ వర్దంతి వేడుకలను మండలవ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్దఅంబేద్కర్ చిత్రపటానిక అంబేద్కర్ అభిమానులు, వివిధ కుల సంఘాల నాయకులు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ మేధావి బి.ఆర్.అంబేదకర్ రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రాసాడని, నేటి యువత ఆయన మార్గంలో నడవాలని అన్నారు. అనంతరం పలువురు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పిండిప్రోలు రామచంద్రయ్య, నాగిరెడ్డి, కొమ్ము సైదులు, నాగరాజు, మట్టయ్య, కొండలు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుని ఆర్థిక సాయం

*రాజపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:*

రాజాపేట మండలం నమిల మధిర గ్రామం అయిన పిట్టల గూడెంలో ఇటీవల మరణించిన పసిపాప కుటుంబానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల శ్యామ్ సుందర్ రావు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్య క్రమం లో గ్రమశాఖ అధ్యక్షులు మాయకోటి రాజు ,మేకల రమేష్ ,మంత్రి రాజు బత్తిని మధు నీల శేఖర్,ఉట్కూరి కనకయ్య చత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

*నల్లగొండ కలెక్టరేట్, 06, డిసెంబర్,ప్రభాతవార్త:*

నల్లగొండ నెహ్రూ యువ కేంద్రం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సిధార్థ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి :గా విచ్చేని ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ యువత ఇలాంటి అవగాహనా సదస్సులు వినియోగించుకోవాలని, అదేవిదంగా తమ గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. 2030నాటికి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషిచేయాలన్నారు. లైంగిక వ్యాధులు, ఎయిడ్స్ నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ సంఘం సభ్యులు సుదాకర్, సంపతయ్య, రవీందర్‌లు వివరించారు. ఈ సదస్సులో



ప్రవీణ్, శ్రీనివాస్, జానయ్య, కొండా నాయక్, సంపత్, యువతీ యువకులు పాల్గొన్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేయాలి

*నకిరేకల్,06, డిసెంబర్, ప్రభాతవార్త:*

జాతీయ పెన్షన్ విధాన ఉద్యోగులకు, ఉపాద్యాయులకు శాపంగా ఉందని, అదేవిదంగా జాతీయ విద్యావిధానం2020 వికేంద్రీకరణ వ్యాపారీకరణలనుపెంచి పోషించే విదంగా ఉందని వాటిని రద్దు చేయాలని డిమాండ్‌తో దేశవ్యాప్తంగా ఎస్ ఎయుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రచార జాతలో భాగంగా మంగళవారం నకిరేకల్ పట్టణంలో జిల్లా ఉన్నత పాఠశాలనుంచి ఇందిరా గాంధీవిగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి సిపిఎస్, నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్‌జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాద్యాయులకు అనా య్యయం చేస్తూ తీసుకువచ్చిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని రద్దు సిపాపెన్షన్ పథకం పురుద్దరించాలని అదేవిదంగా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యంచేస్తూ వచ్చినన్యూ ఎడ్యుకేషన్‌పాలసీ2020ని



వెంటనే రద్దు చేయాలని, కొత్త పాలసీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు యాట మధుసూదన్ రెడ్డి, గేర నరసింహ, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు , మండల శాఖ అధ్యక్షులుట హమూఇర్త, జిల్లా మహిళా కన్వీనర్ చింతమళ్ల వ ం లక్ష్మి, ప్రధానకార్యదర్శి కు ర్మిళ్ల శ్రీనివాస్, నాయకులు బి.వేణుగోపాల్ పి.జయ సాగర్, ఎల్.నగేష్, ఎండి.షరీఫ్, శంకర్, ఆర్.రాకేష్, వెంకన్న, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులను ప్రోత్సహించడానికి క్రీడా మైదానాలు

*పెద్దవూర, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*




మండల కేంద్రంలోని తుమ్మచెట్టు దగ్గర డివెన్‌మెర్సీ పాఠశాలలో చిన్న పిల్లలకు ఆటల - పాటల పోటీల కోసం చిన్న పిల్లలు ఆడుకోవడానికి ఆటల సామాగ్రి పెట్టడానికి పాఠశాల కరస్పాండెంట్ హెర్మన్‌రాజ్ ఫాదర్ చేతుల మీదుగా క్రీడా మైదానాన్ని భూమి పూజ చేశారు. అనంతరం విద్యార్ధిని, విద్యార్ధులు ఆటల పోటీలలో రాణిస్తూ చదువులో కూడా అనుకున్న విజయాన్ని సాధించాలని ఆ భ గవంతున్ని ప్రార్ధించారు. విద్యార్ధులను క్రీడలను ప్రోత్సహించడానికి క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు పిఈటి మంగ్యానాయక్, బాలాజీ, నగేష్, సరిత, మాధురి, విద్యార్ధిని, విద్యార్ధులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ మృతి

*పెద్దవూర, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

మనస్థాపానికి గురై ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పర్వేదుల గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పున్నె ధనలక్ష్మి అను ఆమేకు 10సంవత్సరాల క్రితం వివాహం అయినది. తన కుటుంబ కలహాల కారణంగా ఆమె తేది 19.11.2022 రోజున పర్వేదులలోని తన ఇంటి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన్నారు. ఆమెను చికిత్సం నిమిత్తం నల్లగొండలోని శ్రీలక్ష్మి ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా 6.12.2022 రోజున మరణించడం జరిగింది. మృతురాలి తల్లి కుంచెపు కళమ్మ ఫిరా ్యదు మేరకు కేసు నమోదు చేసి, మృతురాలి యొక్క మరణ వాగ్మూలంను నల్లగొండ జడ్జీ గారిచే రికార్డు చేయించడం జరిగింది. మృతురాలి తల్లి కుంచెపు కళమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పరమేష్ తెలిపారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ టౌన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త*



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకు పూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, అన్నదాతలు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మంగమణి, ఎన్‌వి చారి, లక్ష్మీ చందోలు, ధానేశ్వరరావు, సత్యవతి, పగిళ్ల రోశయ్య, సూరమ్మ, శివకోటి, మల్లిఖార్జునరావు, శ్రీదేవి, వంగవీటి పుల్లయ్య, నాలం సుధాకర్ తదితర కుటుంబ సభ్యులు పాల్గొని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, అప్పారావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్నుల పంపిణీ

*మునగాల, డిసెంబర్ 06 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తి మ్మారెడ్డిగూడెం ప్రాధమిక పాఠశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఅంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఈసి మెంబర్ దైద సురేందర్ పాఠశాల విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం గర్వించే మేధావుల్లో అంబేద్కర్ ప్రధముడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నర్సింహారెడ్డి, సామాజిక కార్యకర్త నగేష్, వట్టెపు హుస్సేన్, మాతంగి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల వీరబప్రహ్మనందరెడ్డి జన్మదిన వేడుకలు

*నల్లగొండ టౌన్, 06,డిసెంబర్,ప్రభాతవార్త:*



కోమటిరెడ్డి అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నంద్యాల వీరబ్రహ్మనందరెడ్డి జన్మదిన వేడుకలను కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం అభిమానులు కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి , శ్రీనివాస్‌రెడ్డి, గాదరి రవి, అజయ్, కౌన్సిలర్ ఏర్పుల రవి, అయితరాజు శివ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలిః జాజుల శ్రీనివాస్‌గౌడ్

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 06ః*



రేపటి నుండి ప్రారంభయ్యే పార్లమెంటు సమావేశాల్లో బీసీ జనగణన చేసే విధంగా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం హాలియాలో బీసీ విద్యార్థి, యువజన సంఘాల పోరుయాత్ర సభను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభ్యుం పశుపక్షాదులకు కూడా లెక్కలు కట్టి బీసీలను లెక్కించకుండా తీవ్ర అన్యాయం చేస్తుందని అవేదన వ్యక్త పరిచారు. 62 శాతం ఉన్న బీసీల ప్రయోజనాలు పట్టించుకొని ఏ రాజకీయ పార్టీనైనా ఓడగొడతామన్నారు. బీసీ విద్యార్థుల సమస్యలను తక్షణమే కేంద్ర , రాష్ట్రన్న ప్రభుత్వాలు పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల అంజనేయులుయాదవ్, బొడ్డు వెంకట్, మోర మధుయాదవ్, నకినబోయిన సతీష్, జోగు రమేష్, ఓరోజు శ్రీనివాసాచరి, పిల్లి వెంకటేశ్వర్లు, రేపాకుల సాయికుమార్, మేకల శివ, వెంకీ, గణపురం శంకర్, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## డా.బిఆర్. అంబేద్కర్ చదువు మొక్క విలువను తెలియజేసిన మహనీయుడు

*పెద్దవూర, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*



బిఆర్.అంబేద్కర్ చదువు యొక్క విలువను తెలియజేసిన మహనీయుడు అని గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ బాబురావు అన్నారు. మంగళవారం బ్యాంక్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు ఎనలేని మేలు చేసి సమాజంలో గౌరవంగా జీవించేలా హక్కులను కల్పించారన్నారు. ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థికశాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి ఇతను కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పిహెచ్‌డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడన్నారు. అతను చదువుకోవాలని, తన కుటుంబానికి ఉపాధి పొందాలని, తనలోని చెడు అలవాట్లన్నింటిని వదులుకోవాలని నిర్ణయించుకున్నాడన్నారు. యువత తన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అకౌటెంట్ భగత్‌సింగ్, క్యాషియర్ బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళులు

**కోదాడ రూరల్, డిసెంబర్ 06 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ, టిడిపి, టిఎమ్మార్పిఎస్, బహుజన సమాజ్ పార్టీ, మాల మహానాడు, ఎంఎస్‌పి, బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ 66వ వర్ధంతిని నిర్వహించి ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు రాజ్యాంగ ఫలాలు నేడు అందుతున్నాయంటే అంబేద్కర్ కృషియేనన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. అంబేద్కర్ కృషి ఫలితంగానే నేడు అట్టడుగున ఉన్న వర్గాల ప్రజలకు రాజ్యాంగ ఫలాలు దక్కాయన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పార్టీలు, సంఘాల నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పార సీతయ్య, చింతలపాటి శ్రీనివాసరావు, కందుల కోటేశ్వరరావు, కోట మధు, కందుల చంద్రశేఖర్, కారింగుల అంజి, చింతల నాగేశ్వరరావు, సంపెట ఉపేందర్‌గౌడ్, నంబూరి సూర్యం, ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, పిడతల శ్రీనివాసరావు, సోమపంగు సహదేవు, సజ్జా రామ్మోహన్‌రావు, చింతాబాబు మాదిగ, బచ్చలకూర నాగరాజు, కలకొండ ఆదినారాయణ, గంధం పాండు, గంధం రంగయ్య, పిడతల శ్రీను, పాలడుగు నాగరాజు, పిడతల శంకర్‌రావు, తీగల అశోక్, ఏపూరి రాజు, కొండపల్లి ఆంజనేయులు, కర్ల విజయరావు, భూక్యా రవినాయక్, మౌలానా, పిడమర్తి వెంకట్రావ్, కనగాల నారాయణ, వంగవీటి శ్రీనివాసరావు, వంగాల పిచ్చయ్య, మునగాల శ్రీనివాస్, అంబడి సుధాకర్‌రెడ్డి, కట్కోజు నాగేంద్రచారి, మునగ నరేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఎల్ఐసి కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ భానుకుమార్, ఆర్‌జి ప్రకాష్, అరుణ్‌కుమార్, అమర్‌సింగ్, శ్యాంబాబు, రామకృష్ణ, వి జయశంకర్, సువర్ణరాణి, కన్నయ్య, శ్రీనివాస్, శృతి, రవికుమార్, హుస్సేన్‌బీ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ బాటలోనే ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన

**కోదాడ రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త**

అంబేద్కర్ చూపిన బాటలోనే ముఖ్యమంత్రి కెసిఆర్ నేడు పాలన సాగిస్తున్నారనని ఎంపిపి చింతా కవితారెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావులు అన్నారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శకుంతల థియేటర్ వద్ద గల విగ్రహానికి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ స ందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన బాటలోనే నేడు రాష్ట్రంలో కెసిఆర్ బడుగు బలహీనవర్గాల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ నేడు రాష్ట్రాన్ని దేశానికి నిలుపుతున్నారన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దళిత బంధు పథకం ప్రవేశపెట్టిన దళితుల పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్ అని కొనియాడారు. అంబేద్కర్ దూరదృష్టి, దార్శనికత వల్లే దేశం సామాజిక న్యాయం దిశగా ముందడుగు వేస్తుందని, భారతీయ సమాజానికి ఆయన చూపిన మార్గం ఎప్పటికీ ఆదర్శనీయమన్నారు. నేటి యువతను ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట మధు, కందుల చంద్రశేఖర్, కారింగుల అంజి, చింతల నాగేశ్వరరావు, సంపెట ఉపేందర్‌గౌడ్, గుండెల సూర్యనారాయణ, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, మదార్, కమదన చందర్‌రావు, అలవాల అపర్ణ వెంకట్, డాక్టర్ బ్రహ్మం, పోటు రంగారావు, బత్తుల ఉపేందర్, వంశీ నాని, మధు, నాగరాజు, ముస్తఫా, లాజర్ తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మునగాల, డిసెంబర్ 06 ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఇంచార్జి కంప్యూటర్ ఆపరేటర్ ప్రసాద్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభించి నెలలు గడిచినా నేటి వరకు బిల్లులు రాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీల కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు నెమ్మాది నాగలక్ష్మి, రంగమ్మ, మంగమ్మ, లింగమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌కు ఘన నివాళులు

**భువనగిరి టౌన్, డిసెంబర్ 06 ప్రభాతవార్త :**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా దళిత శక్తి ప్రోగ్రాం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆద్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ మహారాజ్ మాట్లాడుతూ సమాజంలోని బిసి,ఎస్సి,ఎస్టి ప్రజల కన్నీళ్లను తుడవడానికి, వారి కష్టాలను రూపుమాపడానికి తన జీవితాంతం త్యాగం చేసి, ఎన్నో కష్టాలను అనుభవించి అనగారిన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించారన్నారు. కుల,మత,ప్రాంత,లింగ వివక్షలతో జీవిస్తున్న భారత దేశ ప్రజలందరికీ భారత రాజ్యంగం ద్వారా సమానతా ్వన్ని పంచాడన్నారు. నిమ్న జాతులకు ఓటు హక్కునిచ్చి రాజ్యాధికారానికి బాటలు వేశారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ జయంతి, వర్ధంతులకు ఆయన విగ్రహాలకు పూలదండలు వేస్తూ ఆయన ఆశయాలను మరిచారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. బారత రాజ్యాంగాని ్న పూర్తిగా తొలగించేందుకు కుట్రలు చేస్తున్నాయన్నారు. అంబేద్కర్ ఆశయాలను నేరవేర్చడానికి దళిత శక్తి ప్రోగ్రాం మహనీయుల స్ఫూర్తితో గత 13 సంవత్సరాలుగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య వేధిక అద్యక్షులు బట్టు రాంచంద్రయ్య, డిఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు లింగస్వామి మహారజ్, నర్సింగ్ మహారాజ్, కార్యదర్శి సురేష్ మహారాజ్, మండల నాయకులు శాంతికుమార్ మహారాజ్, మహేష్ మహారాజ్, శ్రీకాంత్ మహారాజ్, సాయి కిరణ్ మహారాజ్, వెంకటేశ్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ వర్ధంతి

**అనంతగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీనవర్గాలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. బడుగు బలహీనవర్గాలకు రాజ్యాంగ ఫలాలు నేడు అందుతున్నాయంటే అంబేద్కర్ కృషియేనన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. అంబేద్కర్ కృషి ఫలితంగానే నేడు అట్టడుగున ఉన్న వర్గాల ప్రజలకు రాజ్యాంగ ఫలాలు దక్కాయన్నారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల, సంఘాల నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**మునగాల, డిసెంబర్ 06 ప్రభాతవార్త**



మండల వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీనవర్గాలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. బలహీన వర్గాలకు విద్య, రాజకీయంగా ఎదగడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మోడల్ స్కూల్‌లో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని విజయరాఘవపురంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సైదులు, కాసాని నాగేశ్వరరావు,పంది జాను, పురుషోత్తం, జిల్లా జాను, రాజేంద్రప్రసాద్, కిన్నెర నాగరాజు, లంజపల్లి మహేష్, జ్ఞానసుందర్, జయరాజు, సాయి, ప్రవీణ్, అనిల్, ఆనంద్, రాము, మణి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన అంజియాదవ్



**అనంతగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త**

మండల కేంద్రం ఎస్సీ కాలనీకి చెందిన చిన్నం నాగరాజు ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు గాయపడి కదలలేని స్థితికి చేరడంతో మంగళవారం తెలంగాణ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లెబోయిన అంజియాదవ్ ఆయనను పరామర్శించారు. వైద్యుల ఖర్చుల నిమిత్తం రూ. 25 వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, భాదిత కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్, దళిత బంధు పథకాన్ని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ అధ్యక్షుడు చిన్నం ఇర్మియ, కత్తిమాల వెంకన్న, బండ గోపి, నకిరికంటి సుందర్‌రావు, చిన్నం వినోదరావు, సత్యానందం, ఈదయ్య, చింతల సాయిగోపి, శ్రీను, బాబు, నారాయణ, వెంకయ్య, పుల్లయ్య, ఉపేందర్, కిరణ్, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.కృష్ణయ్యను కలిసిని రావుల రాజు

**భువనగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త :**

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్.కృష్ణయ్యను బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల రాజు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో అనునిత్యం బిసిల సమస్యల పట్ల పోరాడుతున్న రాజును రాన్ను కాలంలో మరిన్నీ ఉద్యమాలు నిర్మించి బిసిల చైతన్యం కొరకు పోరాడాలని కృష్ణయ్య సూచించారు.

# సిసి రోడ్డు నిర్మాణానికి మోక్షమెప్పుడో

*నడిగూడెం, డిసెంబర్ 06 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెంలో మండల విద్యావనరుల కేంద్రం, వెలుగు కార్యాలయం, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయానికి వెళ్లే రోడ్డు గుంతలతో నిండి అధ్వాన్నంగా తయారైంది. రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. సిసి రోడ్డు నిర్మాణానికి మోక్షం కలగకపోవడంతో వర్షాకాలంలో గుంతల్లో బురద నీరు చేరి రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. నిత్యం ఎంతో మంది ఈ రహదారి గుండా ప్రభుత్వ కార్యాలయాలకు, కెజిబివి పాఠశాలకు వెళ్లి వస్తుంటారు. రోడ్డు అధ్వాన్నంగా ఉండడంతో అవస్థలు పడుతున్నారు. గుంతల్లో ద్విచక్రవాహన చోదకులు కింద పడిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. సిసి రోడ్డు నిర్మించాలని అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుంది. గ్రామాల్లో ఎన్నో వీధుల్లో సిసి రోడ్లను నిర్మించారే తప్ప ఈ రోడ్డు మాత్రం సిసికి నోచుకోకపోవడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు రైతులు రహదారి గుండా వ్యవసాయ భూముల్లోకి



పనుల నిమిత్తం వెళ్లి వస్తుంటారు. రాకపోకలకు ఇబ్బందిగా మారినందున సిసి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# బోదరహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*అనంతగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త*

బోదరహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. మంగళవారం త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బోదకాలు వ్యాధిగ్రస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డిఇసి, ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. దీని వల్ల బోదకాలు రాకుండా చూసుకోవాలన్నారు. బోదకాలు వ్యాధి వచ్చిన వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. బోదకాలును పుండ్లు పడకుండా ఎలా శుభ్రంగా ఉంచుకోవాలో వివరించారు. అనంతరం బోదకాలు వ్యాధిగ్రస్తులకు బక్కెట్, మగ్గు, టవల్, సోపును పంపిణీ చేశారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా



చూసుకోవాలన్నారు. ఈ కర్యాక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరాజు, ఆఫీసర్ అంజయ్య, విజయ్‌కుమార్, కళావతి, మహేష్, శైలజ, శ్రీదేవి, రత్నమేరీ, జ్యోతి, మంజుల, రాధ పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఆధార్ కమిటి ఏర్పాటు

*భువనగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త :*

జిల్లా స్థాయి ఆధార్ కమిటీ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షతన



ఏర్పాటు చేయబడింది. జిల్లా రెవెన్యు అధనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి కన్వీనర్‌గా, మెంబర్లుగా డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ నారాయణరెడ్డి, జిల్లా మేనేజర్ ఎన్.సాయి కుమార్, జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి రామకృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, పోస్ట్ ఆఫీస్ సూపరింటెండెంట్, ఆదార్ హెడ్ ఆఫీస్ ప్రతినిధి వినయ్ మెంబర్లుగా ఉన్నారు. కమిటీ సమావేశంలో నూతనంగా జన్మించిన వారికి ఆధార్ నమోదు చేయడం, పది సంవత్సరాలకు ఒకసారి ఆధార్ నవీకరణ, మొబైల్ అప్డెషన్, ఆధార్ నమోదు కేంద్రాలను పెంపడం, ఆధార్ మోసపూరిత కార్యకలాపాలను కనిపెట్టడంపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ, ఆధార్ నమోదుకు కృషి చేయాలని, ఆధార్ నవీకరణకు ప్రచారం కల్పించాలని తెలిపారు.

# అర్హులందరికీ ఇంటి నిర్మాణం కొరకు 3 లక్షలు ఇవ్వాలి

*భువనగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త :*

అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇంటి నిర్మాణం కోరకు ప్రభుత్వం రూ.3 లక్షలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ అన్నారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో కొండమడుగు నాగమణి అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటి స్థలం ఉన్న ప్రతీ ఒక్కరికి గ్రామ సభలో అర్హులను గుర్తించి రూ.3 లక్షలను వెంటనే ఇవ్వాలన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రతీ గ్రామంలో గ్రామ సభ పెట్టి దళితబంధు అబ్దిదారులను గుర్తించాలని అన్నారు. నూతన పెన్షన్స్ కోసం అప్లికేషన్స్ ప్రతీనెల తీసుకోవాలన్నారు. గతంలో రానటువంటి అర్హులైన వారికి పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని అలాగే ధరణి పోర్టల్‌లో పాస్బుక్ సమస్యలు ఉన్న ప్రతీ ఒక్కరికి న్యాయం జరిగేలా సమస్య పరిష్కారం కొరకు రెవెన్యు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి దయ్యాల



నర్సింహ, కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, కొండ అశోక్, మండల కమిటి సభ్యులు సిల్వేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

*భువనగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త :*

పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో మంగళవారం వాసవిక్లబ్ భువనగిరి అద్యక్షులు చీకటిమల్ల రాములు గురుస్వామి వివాహ వార్షికోత్సవం సందర్భంగా దేవతామూర్తులకు వస్త్ర సమర్పన, అయ్యప్పపడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నసంతర్పన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిడ్డి సత్యం గురుస్వామి, ఆలయ పూజరి నరేందర్ శర్మ, ఉపేష్‌చారి, ఎంకోజి, వాసవి క్లబ్ సభ్యులు ఆకుల రమేష్, బిజ్జాల మహేష్, పాలకుర్తి వేణుమాధవ్, ఆలయ కమిటి అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, చీకటిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్

*నడిగూడెం, డిసెంబర్ 06 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, పలువురు అధికారులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అంబేద్కర్ విగ్రహానికి ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్స్ రవికృష్ణ, రేణుక, ఉపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జవహర్‌నాయక్, సర్వేయర్ నాగేశ్వరరావు, ఎపివో నగేష్, వెంకటేశ్వర్లు, సుధీర్, దున్నా శ్రీనివాస్, జలీల్, బొల్లం శ్రీనివాస్, ఖలీల్, గుండు శ్రీనివాస్, క్రాంతి, సతీష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# దుప్పట్లు, చీరెలు పంపిణీ

*కోదాడ టౌన్, డిసెంబర్ 06 ప్రభాతవార్త*

క్రిస్మస్ వేడుకల సందర్భంగా బాప్టిస్టు పెయిత్ రూరల్ డెవలప్‌మెంట్



సొసైటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం గుడిసెవాసులకు దుప్పట్లు, చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపకులు, బాప్టిస్టు చర్చి ఫాస్టర్ డాక్టర్ వి. యేసయ్య మాట్లాడుతూ ఇలాంటి పేద ప్రజలను సొసైటీ ద్వారా ఆదుకోవాలని కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. దాతలు ఇంకా ప్రోత్సహిస్తే ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎక్కువగా చేపట్టడానికి సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో వంటిపాక జానకి ఏసయ్య, విజయమేరీ, ఫాస్టర్ ప్రభుదాస్, శ్రీనివాసాచారి, గుడిసెవాసులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు

*అనంతగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ సిబ్బందిని సర్పంచ్ తన స్వంత పనులకు వాడుకుంటున్న మండలంలోని వసంతాపురం గ్రామ సర్పంచ్ పులిగండ్ల శ్రీనివాసరావుకు మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు మండల అధికారి తెలిపారు. గ్రామపంచాయితీ సిబ్బందిని తన స్వంత పనులకు వాడుకుంటున్నారని వార్తా పత్రికల నందు వచ్చిన ఆరోపణలపై మండల పంచాయితీ అధికారి విచారణ నివేదిక సమర్పించినందున పంచాయితీరాజ్ చట్టం ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోకూడదో తెలపాలని కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మూడు రోజుల్లో వ్రాతపూర్వకంగా సర్పంచ్ సంజాయిషీ ఇవ్వాల్సి ఉంటుందని ఆదేశించారు. లేని యెడల నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా పుస్తకాల పంపిణి

*మోత్కూర్, డిసెంబర్ 06 ప్రభాతవార్త :*

మండలంలోని పాటిమట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. 2014-15 సంవత్సరంలో 10వ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు వివిద రకాల పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. విశ్రాంత ప్రధానోపాద్యాయులు ఆకవరం వల్లాబాయి మాట్లాడుతూ అంబేద్కర్‌ను స్పూర్తిగా తీసుకుని విద్యార్థులు బాగా చదువును అభ్యసించాలని సూచించారు. విద్యార్థులు సాయికిరణ్, మహేష్, సాయిచందర్, పండుగశివాణి, ప్రధానోపాద్యాయులు అగ్గి రాములు, లింగమల్లు, కృష్ణ, వీరాచారి, నాగలక్ష్మి, నరేష్, ఉప్పలయ్య, రామానుజమ్మ, కృష్ణవేణి పాల్గొన్నారు.ಬ

## ధ్యాన శిక్షణా కార్యక్రమం

**భువనగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త :**

హార్ట్‌ఫుల్‌నెస్ భువనగిరి సంస్థ మరియు శ్రీ లక్ష్మినర్సింహస్వామి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,3 విభాగముల సంయుక్త నిర్వహణలో మెడిటేషన్ ధ్యాన్య శిక్షణ కార్యక్రమం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. మానసిక శారీరక ప్రశాంతతకు, ఆత్మస్థైర్యం పొందుటకు ధ్యాన్య ప్రక్రియ ఎంతో ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ఇట్టి శిక్షణ మాస్టర్ ట్రైనర్ నరసింహ చారి, బ్రదర్ నవీన్ ఆద్వర్యంలో నిర్వహించారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు రిలాక్సేషన్ మరియు మెడిటేషన్ గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రమేష్, అద్యాపక బృందం స్నేహలత, డాక్టర్ బి.జగన్నాథ్, కృష్ణయ్య, పి.బాల్‌రెడ్డి, బాలరాజు, రామకృష్ణ, సుదా, లక్ష్మిలత, సుమలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**భువనగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త :**

బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన నివాళులు అర్పించే తీరిక కూడా మునిసిపల్ కమీషనర్, చైర్మన్‌లకు లేకపోయిందని మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించి సామాజిక వర్గాల ప్రజలను ఆకర్శించేందుకు కపట ప్రేమను చూపుతుంటే భువనగిరి మున్సిపల్ కమీషనర్, చైర్మన్‌లు మాత్రం అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడంలేదన్నారు. బీసి సామాజిక వర్గానికి చెందిన మున్సిపల్ చైర్మన్ పధవిలో కొనసాగుతూ ఏనాడు అంబేద్కర్ వర్ధంతి,జయంతి కార్యక్రమాలు నిర్వహించకుండా దళితులను అమవానపర్చారన్నారు. దళితులు రైతుల పొలాల్లో కూలీలుగా కాకుండా, రైతుగా తన పొలంలో తానే పనిచేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ, పడిగెల ప్రదీప్, ఇటుకల దేవేందర్ మాదిగ, డాకూరి ప్రకాష్, గ్యాస్ చిన్న, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల



రాజు, సుర్వంగ శివలింగం, కర్తాల శ్రీనివాస్, కేశగల్ల చందు, శాంతకుమార్, మాతయ్య, బట్టు మురళి తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

**భువనగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త :**



బస్వపురం ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న బిఎన్ తిమ్మాపురం గ్రామ ప్రజల ధర్నా 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వంటా వార్పుతో నిరసన తెలిపారు. ఈ ధర్నాలో మంగళవారం పిసిసి సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ బస్వపురం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం తెల్లించాలన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇచ్చి, నూతన గ్రామం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోట పెద్దస్వామి, సర్పంచ్ పిన్నం లతా రాజు, ఎంపిటిసి ఉడుత శారధ ఆంజనేయులు, మాజి ఎంపిటిసి జిన్న మల్లేష్, ఎడ్ల వెంకట్‌రెడ్డి, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాత అలైన్మెంట్ ప్రకారం డిజైన్ చేయాలి

**భువనగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త :**



రాయగిరి గ్రామ రెవెన్యు పరిధిలో రీజనల్ రింగ్‌రోడ్డును కొత్త అలైన్మెంట్ కాకుండా పాత అలైన్మెంట్ ప్రకారం డిజైన్ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో సిపిఎం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాగస్వామ్యంతో ఏర్పాటుచేయబడుతున్న రీజినల్ రింగ్‌రోడ్డు, అత్యంత సుప్రసిద్ధ దేవాలయం యాదాద్రి లక్ష్మి నర్సింహ స్వామి కొలువైన యాదాద్రికి అతిసమీపంలో ఉన్న రాయగిరిలో ఆర్ఆర్ఆర్ రోడ్డు పాత పద్దతిలోనే కొనసాగించాలన్నారు. కొత్త డిజైన్ వల్ల దాదాపు 400 ఎకరాల వ్యవసాయ భూములు 300 మంది రైతు కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, రోడ్డు నిర్మాణం జరిగితే వ్యవసాయ భూమిపై ఆదారపడి బ్రతుకుతున్న కూలీలకు ఉపాధికరువయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం కార్యదర్శి పుట్ట రమేష్, గుండ్ల లక్ష్మయ్య, చింతల పెంటయ్య, బద్దం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**భువనగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త :**

ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. గ్రామంలోని సిసిరోడ్లు, అండర్‌గ్రౌడ్ డ్రైనేజి పనులకు గాను హెచ్ఎండిఏ, ఎస్‌డిఎఫ్ నిధుల నుండి రూ.65 లక్షలకు గాను ఎస్‌డిఎఫ్ నిధులు రూ.25 లక్షలు, హెచ్ఎండిఏ నిధులు రూ.40 లక్షలతో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, స్థానిక సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, ఎంపిటిసి మట్ట పారిజాత శంకర్‌బాబు, ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు సామల వెంకటేశ్, నాయకులు జక్క రాఘవేందర్‌రెడ్డి, బల్గూరి మదుసూదన్‌రెడ్డి, అతికం లక్ష్మినారాయణగౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కంచి మల్లయ్య, జమ్ముల రమేష్, జనగాం పాండు, నీల ఓంప్రకాష్ గౌడ్, ఉపసర్పంచ్ పబ్బతి



రాములు, ఎల్లంల వెంకటేశ్, కంబాలపల్లి అంజనేయులు, కడమంచి గంగయ్య, ఎల్లంల వెంకటేశ్, బబ్బూరి రమేష్ గౌడ్, బాతుక అశోక్, పాశం మహేష్, ఎల్లంల బాలమల్లేశ్ యాదవ్, కంబాలపల్లి అంజనేయులు, జిట్టా లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**భువనగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ఆద్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఐఎన్‌టియుసి అధ్యక్షులు నరేష్ ఆద్వర్యంలో ముఖ్య అతిథిగా తంగళ్లపల్లి రవికుమార్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి, మైనార్టీలు అగ్రకులాల్లో ఉన్న పేద ప్రజలకు రాజ్యాంగం నిర్మించిన గొప్ప మహనీయుడని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశాన్ని కొంతమంది పెట్టుబడి చేతుల్లో పెట్టి ప్రయివేటీకరణ చేయబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సేవాధల్ కార్యదర్శి పిట్టల బాల్‌రాజ్, బెండె శ్రీకాంద్, వడిచర్ల కృష్ణాయాదవ్, కైరంకొండ వెంకటేశ్, పోకల యాదగిరి, సయ్యద్ ముల్తానిషా, కాకునూరి మహేందర్, ముచ్చాల మనోజ్‌కుమార్, కూర వెంకటేశ్, బొల్లెపల్లి అశోక్ పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ 66వ వర్ధంతి

**బీబీనగర్, డిసెంబర్ 06 ప్రభాతవార్త :**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా దళిత శక్తి ప్రోగ్రాం ఆద్వర్యంలో బీబీనగర్ మండల కేంద్రంలోని పోచంపల్లి చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు దీపారాధన నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మహేష్ మహారాజ్ మాట్లాడుతూ తన జీవితాన్ని మొత్తం పీడిత, తాడిత వర్గాల కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. బిసి,ఎస్సి,ఎస్టిలకు హక్కులు కల్పించడానికి అగ్రవర్ణాలతో ఒక పెద్ద యుద్దమే చేశారన్నారు. నిమ్న వర్గాలకు ఓటు హక్కును కల్పించి రాజ్యాధికారానికి బాటాలు వేశారని, బిసి,ఎస్సి,ఎస్టిలు రాజ్యాధికార దిశగా ప్రయాణించాలని తెలియజేశారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు నిజాయతిగా పనిచేస్తున్న ఏకైన ఉద్యమ సంస్థ దళిత శక్తి ప్రోగ్రాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జంగయ్య మహారజ్, పోట్ట వెంకటేష్, గడ్డ రాజు, పిట్టల వెంకటేష్ ముదిరాజ్, కట్ట అనీల్, గంగదేవి కృష్ణ, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టివాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం

**భువనగిరి, డిసెంబర్ 06 ప్రభాతవార్త :**

లెప్రసి కేస్ డిటేషన్ క్యాంపేయిన్ 2022 పురస్కరించుకుని జిల్లాయందు జిల్లా వైద్య శాఖ అధికారి ఆద్వర్యంలో స్థానిక జంకాన్‌గూడా కాలనీలో జిల్లా కుష్టివ్యాధి నివారణ అధికారి పాపరావు సర్వే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుండి 22 వరకు 14 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని ఆశ కార్యకర్తలు ప్రతీ ఇంటికి వెళ్లి వారిని క్షున్నంగా పరిశీలించడం జరుగుతుందని, ఎవ్వరికైనా తెల్లని మొద్దుబారిన మచ్చలు గనక ఉన్నట్లైతే ఆరోగ్యకేంద్రానికి రిఫర్ చేయాలని తెలిపారు. ప్రతీ కార్యకర్త రోజుకు 15 నుండి 20 కుటుంబాలు పరీక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుష్టివ్యాధి నివారణ అధికారి పాపరావు, స్థానిక అర్బన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కొండా మురళి, డిఎంపిఎస్ ధరణి కుమార్, జ్యోతిబాయి, సతీష్‌కుమార్, ఎన్‌పిహెచ్ఈఓ బషీరుద్దిన్, డివైపిఎం సైదులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

*గుండాల, డిసెంబర్ 06 ప్రభాతవార్త :*

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంపిపి తాండ్ర అమరావతి శోభన్ అన్నారు. మంగళవారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపిటిసి కుంచాల సుశీల, మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, చేనేత సంఘం చైర్మన్ దుదుక ఉప్పలయ్య, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.షరీఫుద్దిన్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దార సైదులు, నాయకులు కోలుకొండ రాములు, శోబన్‌బాబు, వై.రాఘవులు తదితరులు పాల్గొన్నారు.మండల కాంగ్రెస్ కమిటి ఆద్వర్యంలో..

మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మణ్ లింగాల బిక్షం, మాజి జెడ్పిటిసి కోలుకొండ యాదగిరి, మాసాన్‌పల్లి సర ్పంచ్ ఏలూరి రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నగాని నారాయణ, నాయకులు సుదగాని రాంచంద్రయ్య, అన్నెపర్తి యాదగిరి, డాక్టర్ వెంకన్న, ఎండి.షరీఫుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభకు ప్రోత్సాహం

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త*

ప్రతిభావంతులకు ప్రోత్సాహం కల్పిస్తూ నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమయ్యే భువనగిరి పార్లముంటు సభ్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఇటీవలి తన ప్రతిభతో కబడ్డీ పట్ల తనకున్న ఇష్టం, కృషి , దీక్షా పట్టుదలతో అంచెలంచెలుగా నిర్వహించిన పోటీలలో ఉత్తమ ఆటను ప్రదర్శించి జాతీయ జట్టుకు ఎంపికైన నార్కట్‌పల్లి మండలం కొండపాకగూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన సాయతేజకు మంగళవారం ఆయన మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు.ఈ నెల 8న మధ్యప్రదేశ్‌లో జరుగనున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో తెలంగాణను గెలిపించాలంటూ అందుకు గాను తనకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అంద ॅజ ేశారు .సాయితేజ మరింత ఉ న్నతమైన స్థాయికి ఎదగాలని, తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపిటిసిల జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, కొమ్మనబోయిన మల్లేష్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజ్యాంగ నిర్మాత వర్ధంతి

### అభినవ అంబేద్కర్ సీఎం కేసీఆర్ - ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డా॥బి.ఆర్.అంబేద్కర్ అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.మంగళవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న అంబేద్కర్ భవన నిర్మాణానికి జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డితో కలిసి భూమి పూజ చేసి సమావేశంలో మాట్లాడారు.అంబేద్కర్ తన జీవిత పర్యంతం సామాజిక అసమానతల నిర్మూలనకు పోరాడుతూనే అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగాలనే దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప నాయకుడు ప్రపంచ మేధావి డా॥అంబేద్కర్ అని కొనియాడారు.దళితులు అభివృద్ధి చెందినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం అన్న ఆయన మాటలను నిజం చేస్తున్నారు అభినవ అంబేద ్కర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ మార్గంలోనే నడుస్తూ దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు.ఇలాంటి అదుంభతమైన పథకం దేశంలో ఎక్కడా లేదని అన్నారు.దేశంలోనే ఎ్కడా లేని విధంగా 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర రాజధానిలో ఏర్పాటు చేస్తున్నారని అన్నారు.తెలంగాణ నూతన సచివాలయానికి



అంబేద్కర్ పేరును పెట్టడం ద్వారా అంబేద్కర్ పట్ల తనకున్న విశ్వాసాన్ని భక్తిని చాటుకున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడడమే ఆయనకు మనమిచ్చే అసలైన నివాళులు అని అదే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ముఖ్యమంత్రి పాలన సాగుతుదని వారు అన్నారు.కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య,మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,గ్రామస్థులు,వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అనాధగా మిగిలిన శ్రీపాద మధుకు అండగా నిలిచిన కోమటిరెడ్డి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త*

చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అమ్మమ్మ వద్ద పెరిగి ఇప్పుడు ఆ పెద్ద దిక్కును కూడా కోల్పోయి అనాధగా మిగిలిన వ్యక్తికి ఆసరాగా నిలిచిన భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.మండలంలోని షాపల్లి గ్రామానికి చెందిన శ్రీపాద మధు తన రెండేళ్ళ వయసు నుండి కూడా అమ్మమ్మ వద్ద పురిగాడు.కాగా అనారోగ్యంతో ఇటీవలి మృతి చెందగా నిలువ నీడ కూడా లేకుండా బవదరు దొడ్డిలో రేకులు వేసుకుని జీవిస్తున్న అతను గ్రామస్థుల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు.గ్రామ కాంగ్రెస్ శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అనాథ అయిన అతనికి అండగా ఉంటానని హామీ ఇస్తూ మధుకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.తన సొంత నిధులతో స్థలం కొని ఇచ్చిరాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇంటిని మంజూరు చేయాస్తానని హామీ ఇచ్చారు, కుదరక పోతే కట్టడానికి కూడా తానే నిధులు ఇస్తానని అన్నారు.మంగళవారం షాపల్లి మరియు పరిసర గ్రామాలలో ఇటీవలి మృతి చెందిన పలువురు కుంటుంబాలను ఆయన పరామర్శించి వారికి సంతాపం తెలుపుతూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.పోతినేనిపల్లి గ్రామంలో భీంపాక లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయలు, కొండపాక గూడెం గ్రామానికి చెందిన కోమరవెల్లి పద్మ గుండెబోయిన సుజాతల కుటుంబాలకు రూ.25 వేల చొప్పున, బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండ మల్లయ్య కుటుంబానికి 25 వేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కార్యక్రమాలలో టిపిసిసి కార్యదర్శి దైద రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు శిలిగిరెడ్డి వెంకట్ రెడ్డి, మాగి నాగరాజు, ఉడుతల చిన వెంకన్న, కన్నెబోయిన స్వామి, షేక్ ఇమామ్, జక్కలి పరమేశ్, బొడిగె స్వామి, మాగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

*మోత్కూర్, డిసెంబర్ 06 ప్రభాతవార్త :*



మోత్కూర్ మండలంలోని పలు గ్రామాల్లో, మున్సిపాలిటి కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాష్ట్ర గిడ్డంగుల మాజి చైర్మన్ మందుల సామియల్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వల ప్రకాష్ రాయుడు, మోత్కూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి మేగారెడ్డి, బీసి రిజర్వేషన్ సాధన సమితి ఆద్వర్యంలో బుర్ర శ్రీనివాస్ గౌడ్, బిజెపి ఆద్వర్యంలో కొనతం నాగార్జునరెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఆద్వర్యంలో గుండెగోని రాంచంద్రుగౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాటిమట్ల గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి 66వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అరి ్పంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, బయ్యని రాజు, గౌరు శ్రీనివాస్, సజ్జనం మనోహర్, ప్రధానోపాద్యాయులు అగ్గి రాములు, సాయిచందర్, పండుగ శివాణి, నిమ్మల శ్రీనివాస్, కారుపోతుల వెంకన్న, కూరెళ్ల శ్రీరాములు, అవిశెట్టి కిరణ్, పల్లె బిక్షం, ఎడ్ల శ్రీనివాస్, ఉయ్యాల అంజయ్య, సుంకిశాల యాదగిరి, ఎడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

*బొమ్మలరామారం, డిసెంబర్ 06 ప్రభాతవార్త :*



మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిజెపి కార్యకర్త బానోతు జయేందర్‌ను బిజెపి రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్ పరామర్శించి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తకు బిజేపి అండగా ఉంటుందని, తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ రాక్షస పాలనకు 2023లో ప్రజలు చరమగీతం పాడుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగినేనిపల్లి ఎంపిటిసి పక్కీరు రాజేందర్‌రెడ్డి, బూడిద రాములు గౌడ్, పరిద మహేష్, బానోతు శ్రీకాంత్, దారావత్ శ్రీను, కాట్రోతు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

*వలిగొండ, డిసెంబర్ 06 ప్రభాతవార్త :*



మండలంలోని నాగారం గ్రామానికి చెందిన జూకంటి అయిలయ్య అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరి అయిన రూ.32 వేల చెక్కును మంగళవారం మాజి జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి.సలీం, ఖలీం తదితరులు పాల్గొన్నారు.

## అవకతవకలపై విచారణ జరపాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

*గుండాల, డిసెంబర్ 06 ప్రభాతవార్త :*



మండలంలోని అనంతారం గ్రామంలో జరిగిన పెన్షన్‌ల అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ ఆ గ్రామ స్థానికులు కొమిరె రవి జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. నెలల తరబడి చనిపోయిన వ్యక్తుల పేర్లమీద పెన్షన్ డబ్బులు డ్రా చేసిన నిర్వహకులపై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఇచిచన ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు.

# భారతదేశ అస్తిత్వపు ప్రతీక అంబేద్కర్ ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 06:*
రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారతదేశ అస్తిత్వపు ప్రతీక అని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ వర్థంతి సందర్భంగా హాలియా బస్టాండ్ ముందు, మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేస నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అదిపత్య ధోరణులకు, వివక్షకు తావివ్వకుండా సమస్త మానవులు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో పరస్పర గౌరవంలో జీవించాలనే వసుదైక కుటుంబ దృక్పథాన్ని రాజ్యాంగం ద్వారా పౌర సమాజానికి అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అయన స్పూర్తితోనే దళిత బంధు, సకల జనుల సాధికారతకు తెలంగాణ కృషి అని అయన జాతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాలిటీ చైర్మన్ ఎంపటి పార్వతమ్మశంకరయ్య, మలిగిరెడ్డి లింగారెడ్డి, విరిగినేని అంజయ్య, కూరాకుల వెంకటేశ్వర్లు, నల్లగొండ సుధాకర్, ప్రసాద్‌నాయక్, అన్నెపాక శ్రీను, ఎన్నమల్ల సత్యం, దొరేపల్లి వెంకన్న, సురభి రాంబాబు, రావుల లింగయయ, డొనిమిక్, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, పోషం శ్రీనివాస్‌గౌడ్, అన్నెపాక శ్రీను, అంజనేయులు, మొగులయ్య, నాగరాజు, కొండేటి అశోక్, ఎల్లయ్య, బాబా తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్‌ను పంపిణీ చేసిన ఏకే పౌండేషన్ చైర్మన్: డాక్టర్ బీఅర్ అంబేద్కర్ వర్థంతి సందర్భంగా హాలియాలోని ఐటీఐ కళాశాల విద్యార్థులకు ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టెబోయిని అనిల్‌కుమార్ ఉచితంగా స్పోర్ట్స్ కిట్‌ను మంగళవారం అందజేశారు. కార్యక్రమంల కళాశాల ప్రిన్సిపాల్ అండాలు, సూపరిండెంట్ శివకుమార్, రేవంత్, రవీందర్, నాగరాజు, సుదీశ్, రమేష్, శోభారాణి, సంధ్య, అనిత, అనంద్‌రెడ్డి, సాయి, మోహన్‌రాజు, కళ్యాణ్, కోటి, రాము తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధ్వర్యంలో: హాలియాలోని నిర్మల హాస్పటల్‌లో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ రవికుమార్‌నాయక్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజ్యలక్ష్మి, ముని నాయక్, సురేందర్ నాయక్, తులసిరాం, హాస్పటల్ యజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో: హాలియాలోని మున్సిపాలిటీ ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అనుముల మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నకిరేకంటి సైదులు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పొదిల కృష్ణ, మజహార్ మొయినుద్దీన్, తక్కెళపల్లి సైదులు, అజ్జు, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

చల్మారెడ్డిగూడెంలో: అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ వర్థంతి సందర్భంగ అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధాయయులు అకురాతి అమృతయ్య, ఉపాధ్యాయులు పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లీఖార్జున్, కొరేపాక చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచార గృహాలపై పోలీసుల దాడి

**-ఆధ్యాత్మిక ప్రాంతంలో బరితెగించిన వ్యభిచార మాఫియా**

**-ఇద్దరు మైనర్ బాలికలకు విముక్తి**

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ప్రాంతంలో మంగళవారం పోలీసులు పక్కా సమాచారంతో వ్యభిచార గృహాలపై దాడులు నిర్వహించారు. ఇట్టి దాడుల్లో ఇద్దరు మైనర్ బాలికలతో బలవంతంగా వ్యభిచారం నిర్వహిస్తున్న దీనికి సంబంధించి ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో పోలీసులు యాదగిరిగుట్టలోని వ్యభిచార గృహంపై ఆకస్మికంగా దాడులు చేశారు. మైనర్ బాలికలతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు ఒప్పుకోవడంతో వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇద్దరు మైనర్ బాలికలను సంరక్షణ కోసం చైల్డ్ వెల్ఫేర్ హౌస్‌కు తరలించారు.

# కాలుష్యకారక పరిశ్రమలను శాశ్వతంగా తొలగించాలి

*బీబీనగర్, డిసెంబర్ 06 ప్రభాతవార్త :*
ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న కాలుష్యకారక పరిశ్రమలను శాశ్వతంగా తొలగించాలని వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలోని ఆస్టర్ ఇండస్ట్రీ వద్ద గత 33 రోజులుగా గ్రామ కాలుష్య నిర్మూలన సమితి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు మహ్మద్ అతహార్ మంగళవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు ముప్పు విటిల్లేవిధంగా రసాయన పరిశ్రమలు తమ వ్యర్థ రసాయన జలాలతో పాటు వాయువును వదలడంతో ప్రజలు అనారోగ్యపాలవుతున్నారని అయినా స్థానిక ఎమ్మెల్యే, ఎంపి పట్టించుకోవడంలేదని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కంటితుడుపు చర్యలు తీసుకోవడం తప్ప పరిశ్రమలను శాశ్వతంగా తొలగించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా రసాయన పరిశ్రమలను శాశ్వతంగా తొలగించాలని లేనిపక్షంలో వైఎస్ఆర్‌టిపి ఆద్వర్యంలో ఉద్యమానికి సహాయ పడుతూ ఉద్యమాన్ని ఉద్రుతం చేయడానికి తమవంతు పాత్ర పోశించనున్నట్లు, అవసరమైతే వైఎస్ఆర్‌టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సైతం ఈ ఉద్యమానికి సంఘీభావం తెలపడానికి వెనుకాడేదిలేదని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే,ఎంపిలు తగిన చొరవ చూపించి పరిశ్రమలను వెంటనే శాశ్వతంగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిపి జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేశ్, భువనగిరి పట్టణ అధ్యక్షులు సాయినివాస్, మైనార్టీ అద్యక్షులు వాహెద్, యూత్ అధ్యక్షులు అమెర్, సోహెల్, రేవంత్, నాయకులు రంగా భూపాల్ గౌడ్, చింతల సుదర్శన్‌రెడ్డి, భువనగిరి స్వామి గౌడ్, చెరుకు బాస్కర్ గౌడ్, చంద్రగాని కొండల్ గౌడ్, పంజాల శ్రీనివాస్, ఆరుపుల్ల జహంగీర్, పెంటబోయిన ఎట్టెయ్య, గాండ్ల బాల్‌రాజు, ఊటికొండ రాజు, జెగిని అంజనేయులు గుప్త, మూల స్వామి, బాలకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దొంత బాస్కర్, బొడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి

*తిరుమలగిరి డిసెంబర్ 06 ప్రభాతవార్త*
మండలంలోని తాటిపాముల గ్రామంలో డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర ్పంచ్ ఎర్ర శోభ శ్రీనివాస్, ఎంపిటిసి కొర్ల ప్రవీణ్, మాజీ సర ్పంచ్ కారుపోతుల అంజయ్య, చీటూరి లింగయ్య, యమగాని ఐలయ్య, టిఆర్ఎస్ యూత్ సూర్యాపేట జిల్లా నాయకులు దయా యాదవ్, భూపతి కొమరయ ్య, చెరకు సోమయ ్య, పొట్టి ఎల్లయ ్య, ఐల ఉపేందర్‌గౌడ్, ఆకుల వెంకటేశ్వర్లు, కాకర్ల రమేష్, బాషా, పాక స్వామి, పురుషోత్తం, బందెల జేమ్ ్స, ఎర్ర గణేష్,సుధాకర్, మల్లేష్, సాగర్,కన్న, అంజి, పరుశురాములు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్పూర్తితో ముందుకు సాగుతాం

*వలిగొండ, డిసెంబర్ 06 ప్రభాతవార్త :*



దేశంలో మనువాద బావజాలానికి వ్యతిరేకంగా పోరాడుతూనే మహనీయుడు అంబేద్కర్ కల్పించిన భారత రాజ్యాంగ హక్కులను కాపాడుకుందామని ఆయన సూర్తితో ముందుకు సాగుదామని శాసన సభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి, దళిత ఐక్య వేధిక అధ్యక్షులు బట్టు రాంచంద్రయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆద్వర్యంలో అంబేద్కర్ వర్ ్ధంతి కార్యక్రమాన్ని మాలమహనాడు జిల్లా అధ్యక్షులు పెరుమండ్ల యాదగిరి, ఏఐవైఎఫ్ జిల్లా అద్యక్షులు ఎల్లంకి మహేష్, టిఎంఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంగారం రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అట్టడుగు వర్గాల ప్రజలకు విద్యా, వైద్యం, రాజకీయ సామాజిక వివిద రంగాల్లో సమాన అవకాశాలు కల్పిస్తూ రాసిన భారత రాజ్యాంగాన్ని దేశంలో ఏలుబడిలో ఉన్న బిజెపి ఆర్ఎస్ఎస్ సమూలంగా మార్చి మూలసూత్రంగా ఉన్న మనువాద సిద్దాంతాన్ని అమలు చేయాలని బావిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి కిష్టయ్య, ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ దుబ్బ రామకృష్ణ, శీలం స్వామి, సాయిని యాదగిరి, డిఎస్‌పి జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ మహారాజ్, రాపోలు పవన్‌కుమార్, ఎర్ర రాఖేష్, దుబ్బ లింగం, ఎర్ర మహేష్, కల్యూరి రాంచందర్, పండుగ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా



*వలిగొండ, డిసెంబర్ 06 ప్రభాతవార్త :*
వలిగొండ పట్ ్టణాన్ని అన్ని విధాలుగా ముఖ్యమంత్రి కెసిఆర్ సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని భువనగిరి శాసన సభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎస్‌డిఎఫ్ రూ.25 లక్షలు, సిడిపి కోటి, ఎంజిఎన్ఆర్ఈజిసి 30 లక్షలు, సిసి రోడ్లు, అండర్ డ్రైనేజి పనులకు మల్లెపల్లిలో రూ.10 లక్షలతో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజి పనులకు శంకుస్తాపన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలో వలిగొండ, గొల్నెపల్లి, నాగారం, నెమలికాల్వ, క్లస్టర్ల రైతువేధికను రూ.12 లక్షల నిధులతో నిర్మించగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలిగొండ పట్టణానికి అనేక నిధులు కేటాయించి అన్ని మౌళిక వసతులు కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజ్, జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, సర్పంచ్ బొల్ల లలిత శ్రీనివాస్, ఎంపిటిసిలు పల్సం రమేష్, కుందారపు యశోద కొమురయ్య, పల్లెర్ల బాగ్యమ్మ, మార్కెట్ కమిటి అధ్యక్షురాలు కొనపురి కవిత రాములు, మండల రైతు కోఆర్డినేటర్ పడమటి మమత, మండల, పట్టణ అద్యక్షులు వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, పిఆర్ఏఈ సుగునాకర్‌రావు, ఎంపిడిఓ గీతారెడ్డి, ఎంపిఓ కేధారేశ్వర్, ఎంఏఓ అంజనీదేవి, మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దెల మంజూల, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.